


## జిల్లాలో అక్రమ ఇసుక రవాణాను పూర్తిగా అరికట్టాలి

- జిల్లా కలెక్టర్ ప్రియాంక అల


# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

మంగళవారం 27, ఫిబ్రవరి 2024 | 16 పేజీలు




# ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం

## రేపటి నుండి పరీక్షలు

ఉదయం 9 నుండి 12. గంటల వరకు జరగనున్న పరీక్షలు

70 సెంటర్లు, 36,578 మంది విద్యార్థులు

నిమిషం ఆలస్యమైనా " నో ఎంట్రీ "

డౌన్‌లోడ్ చేసుకున్న హాల్ టికెట్లకు అనుమతి



2వ పేజీలో...

**ఖమ్మం, ప్రభాతవార్త:** ఇంటర్మీడియట్ పరీక్షలకు సర్వం సిద్ధమైంది. రేపటి నుండి ప్రారంభం కానున్న ఈ పరీక్షలు మార్చి 19వ తేదీ వరకు కొనసాగనున్నాయి. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. నిమిషం ఆలస్యమైనా నో ఎంట్రీ. జిల్లాలో 70 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 131 జూనియర్ కళాశాలలకు చెందిన 36,578 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరు కానున్నారు. ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు 18,481 మంది హాజరు కానుండగా, ఇంటర్ సెకండియర్ విద్యార్థులు 18,097 మంది హాజరు కానున్నారు. ఈ పరీక్షల నిర్వహణకు అధికార యంత్రాంగం పకడ్బందీగా ఏర్పాటు చేసింది.

# ఇసుకాసరులకు.. ధీమాగా..భీమా



**కొత్తగూడెం, ప్రభాతవార్త:**

"మీకేం భయంలేదు... మీ వెంట నేనున్నా... దర్జాగా దోచుకోండి... ఎంచక్కా సంపాదించుకుందాం... అందిన కాడికి తోడుకొని సొమ్ము చేసుకుందామంటూ ప్రముఖ నాయకుడు ఇసుకాసరులకు ధీమాగా... 'భీమా' ఇస్తున్నారు... తన ఇన్‌ఫ్లూయన్స్‌ను ఉపయోగించుకొని మరీ దర్జాగా ఇసుకను తరలిస్తున్నారు. స్థానిక వాగులు, వంకలలో దొరికే ఇసుకను తోడుకుంటూ స్థానిక అధికారులకు ఎంతోకొంత ఇచ్చుకొని వారి సహాయ సహకారాలతో స్థానికంగా జరిగే నిర్మాణాలకు ఇసుకను తరలిస్తున్నారు. ఒక ఇసుక ట్రాక్టర్ తరలిస్తే సుమారు ఐదారువేలకు అమ్ముకుంటున్నారు. స్థానికంగా దొరికే ఇసుకనే ఇంత ధరకు అమ్ముతుంటే ఇక గోదావరి, కిన్నెరసాని ఇసుకకు మరీ డిమాండ్ చెప్తున్నారు. దీంతో జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పరిసర ప్రాంతాల్లో ఇసుక అక్రమ రవాణా జోరందుకుంది. పోలీసులు, అటవీ అధికారులు, స్థానిక రెవెన్యూ అధికారులు దాడులు నిర్వహించినా కానీ ఇసుకాసరులు ఆగడం లేదు. వారికి అండగా 'బీమా'గా.. ధీమాను ఇస్తుండటంటే ఈ అక్రమ దందా మరీ ఎక్కువైపోయింది. గత రెండు రోజులుగా కొత్తగూడెంలో వరుసగా పోలీసులు, అటవీ అధికారులు ఇసుక టిప్పర్లను పట్టుకొని పోలీస్ స్టేషన్లకు తరలించారు. అయితే తాజాగా సోమవారం నాడు కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో జిల్లాలో అక్రమ ఇసుక రవాణాను

2లో..

జోరందుకున్న అక్రమ ఇసుక రవాణా...

పోలీసులు, అటవీ అధికారులు దాడులు జరిపినా ఆగని దందా

ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్న ఇసుకాసరులు

ఇసుక అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టాలని ఆదేశించిన కలెక్టర్



2వ పేజీలో...

# గేదెల రుణగ్రస్తులపై.. జప్తునకు రంగం సిద్ధం

## జప్తు నోటీసులు జారీ చేసిన అధికారులు

-గేదె రుణాల్లోనూ అవకతవకలు..!

-సబ్సిడీలు రాక చతికలబడ్డ బక్కరైతులు

-కొంత సమయం ఇవ్వాలని మంత్రిని కోరుతున్న రైతులు

**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి :** పాడి గేదెల కోసం రుణాలు తీసుకున్న రైతుల ఇండ్లు జప్తు చేసేందుకు రంగం సిద్ధమైంది. రైతుల ఇండ్లకు వెళ్లి చెంబు ముంత బయట వేసేందుకు అధికారులు సిద్ధమైనట్లు సమాచారం.. ఇందుకు సంబంధించిన నోటీసులు జారీ చేశారు.. సబ్సిడీలు రాకపోవడంతో 2017 నుంచి, వడ్డీలు పేరుకుపోయి కొందరు బక్కరైతులు చతికలపడ్డారు. జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ పరపతి సంఘాల ద్వారా కోట్ల రూపాయల రుణాలు, గేదెల కోసం ఇచ్చారు.. ఇలా ఉంటే కొందరు బడా రైతులు ఈ లోన్ల విషయంలో కూడా బినామీలను అడ్డం పెట్టుకొని సొమ్ము చేసుకున్నట్లు ఆరోపనలు వినిపిస్తున్నాయి..

# ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి..)

హాల్ టికెట్లు ఆయా కాళాశాలల నుండి పొందిన హాల్ టికెట్లతో పాటు ఎవరైనా విద్యార్థులు ఇంటర్నెట్ ద్వారా హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకున్నా కూడా ఎటువంటి సంతకాలు లేకున్నా కూడా వాటిని అనుమతిస్తామని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కె. రవి బాబు స్పష్టం చేశారు. కళాశాలలకు చెల్లించాల్సిన ఫీజులు చెల్లించకుండా ఉన్న విద్యార్థులను యాజమాన్యం ఇబ్బందులు పెట్టినట్లయితే ఎటువంటి డబ్బులు చెల్లించకుండానే ఇంటర్నెట్ సహాయంతో డౌన్ లోడ్ చేసుకున్న హాల్ టికెట్లపై ప్రిన్సిపల్, లేదా కళాశాల యాజమాన్యం సంతకాలు లేకున్నా కూడా అనుమతిస్తామని ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించే ఈ పరీక్షలకు పరీక్షా సెంటర్ల వద్ద 144 సెక్షన్‌ను విధించారు. పటిష్టమైన పోలీస్ బందోబస్త్ నడుమ పోలీస్ స్టేషన్ల నుండి నుండి ఆయా పరీక్షా సెంటర్లకు ప్రశ్నా పత్రాలు తరలించనున్నారు.



జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి రవి బాబు

పరీక్షలు జరిగే సమయంలో పరీక్షా సెంటర్లకు దగ్గరలో ఉన్న జిరాక్స్ సెంటర్లు మూసివేయనున్నారు. ఉదయం 9. గంటల నుండి జరగనున్న ఈ పరీక్షలకు విద్యార్థులు గంట ముందే పరీక్షా సెంటర్‌లకు చేరుకోవాల్సి ఉంటుంది. పరీక్షా సంటర్లు ఎక్కడ ఉన్నాయో తెలుసుకునేందుకు విద్యార్థులు వారి కుటుంబ సభ్యులు ఒక రోజు ముందుగానే ఆయా పరీక్షా సెంటర్లను సందర్శించడం ఉత్తమం. ఖమ్మం నగరంలో 38 సెంటర్లు ఏర్పాటు చేశారు. ఆయా సెంటర్లలో పరీక్షలు రాసేటువంటి విద్యార్థులకు ట్రాఫిక్ సమస్య తలెత్తే ప్రమాదం ఉంది. ముందు జాగ్రత్త చర్యగా వారు ప్రయాణించే వాహనాలు ట్రాఫిక్ లేని ప్రాంతం నుండి ప్రయాణించి సకాలంలో గంట ముందే ఆయా సెంటర్లకు చేరుకునే విధంగా ముందస్తు చర్యలు తీసుకోవడం మంచిది.

పరీక్షా హాలులోకి ఎటువంటి ఎలక్ట్రికల్ పరికరాలకు అనుమతి లేదు. పరీక్షా సెంటర్ల వద్ద తాగునీరు, వైద్య సదుపాయాలు ఏర్పాటు చేశారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా విద్యుత్ సౌకర్యం కల్పించారు. ఈ సారి అన్ని పరీక్షా హాలులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఎటువంటి అవకతవకలు పాస్ కాపీలకు తావు లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకున్నారు. మూడు ప్రత్యేక మైన ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేశారు. ఈ పరీక్షలు రేపటి నుండి 19 వ తేదీ వరకు కొనసాగనుండగా, జిల్లాలో మాత్రం మార్చి 16 వరకు నిర్వహించనున్నారు. 18, 19 తేదీలలో మోడ్రన్ లాంగ్వేజ్ సబ్జెక్టులకు సంబంధించిన పరీక్షలు జరగనున్నాయి. ప్రధానంగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఫిబ్రవరి 28న సెంకడ్ లాంగ్వేజ్, మార్చి 1 వతేదీన ఇంగ్లీష్ పేపర్ 1, 4వ తేదీన మాథ్స్ పేపర్ 1ఎ, బోటమింగ్ పేపర్ 1, పొలికల్ సైన్స్ పేపర్ 1 పరీక్షలు జరగనున్నాయి. మార్చి 6వ తేదీన మాథ్స్ పేపర్ 1బి, జువాలజీ పేపర్ 1, హిస్టరీ పేపర్ 1, 11వతేదీన ఫిజిక్స్, ఎకనామిక్స్ పరీక్షలు నిర్వహించనున్నారు. 13వ తేదీన కెమిస్ట్రీ, కామర్స్ పరీక్షలు జరగనున్నాయి. 15వ తేదీన పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ బ్రిడ్జి కోర్సెస్ మ్యాథ్స్, బైపిసి విద్యార్థులకు ఈ పరీక్షలు జరగనున్నాయి. అదే విధంగా ఇంటర్మీడియట్ సెకండియర్ విద్యార్థులకు ఫిబ్రవరి 29న సెకండ్ లాంగ్వేజ్, మార్చి 2న ఇంగ్లీష్, 5వ తేదీన మాథ్స్, బోటమి, పొలిటికల్ సైన్స్ పరీక్షలు జరగనున్నాయి. మార్చి 7వ తేదీన మ్యాథ్స్ పేపర్ బి, జువాలజీ , హిస్టరీ, 12వ తేదీన ఫిజిక్స్, ఎకనామిక్స్, 14వ తేదీన కెమిస్ట్రీ, కామర్స్, 16న పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, మ్యాథ్స్ బ్రిడ్జి కోర్సెస్ మ్యాథ్స్ బైపిసి విద్యార్థులకు పరీక్షలు జరగనున్నాయి. విద్యార్థులు ప్రశాంతంగా నిబద్దంగా పరీక్షలకు హాజరయ్యేందుకు సిద్ధంకావాల్సి ఉంది. అధికార యంత్రాంగం పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసింది. ఉదయం 9 .గంటల నుండి 12 గంటల వరకు జరిగే పరీక్షలకు గంట ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాల్సి ఉంటుందని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి రవి బాబు తెలిపారు. ఎటువంటి ఒత్తిడి లేకుండా సక్సెస్‌ఫుల్‌గా విద్యార్థులందరూ పరీక్షలు రాయాలని వారందరికీ బెస్ట్ విసెష్ తెలిపారు.

# ఇసుకాసరులకు ధీమాగా.. 'భీమా'...

(మొదటి పేజీ తరువాయి..)

పూర్తిగా అరికట్టి ప్రభుత్వ ఆదాయాన్ని పెంచేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

**- పోలీసులు, అటవీ అధికారులు దాడులు జరిపినా ఆగని దందా**

ఇన్ని రోజులు జిల్లాలో చెదురుమొదురుగా పోలీసులు, అటవీ అధికారులు దాడులు చేసి ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని ప్రయత్నించినా కానీ ఇసుకాసరులు ఆగకుండా మరీ తోడేసుకుంటున్నారు. పగలు ఇసుక తోడితే అందరికీ తెలిసిపోతుందని రాత్రి సమయాల్లో అడ్డూ అదుపు లేకుండా మరీ రెచ్చిపోతున్నారు. కూలీలతో పని ఆలస్యం అవుతుందని భావించిన కొందరు ఏకంగా జేసీబీలను తీసుకొచ్చి మరీ ఇసుకనే తోడేసుకుంటున్నారు. అడ్డుగా ఎవరు వచ్చినా... వారికి వ్యతిరేకంగా ఎవరైనా మాట్లాడితే వారిని బెదిరించడం జరుగుతోంది. అధికారులు ఎవరైనా అటుగా వెళ్తే ఎంతోకొంత ముట్టజెప్పి మరీ పంపిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఆదివారం, సోమవారం నాడు ఇసుక టిప్పర్లను పోలీసులు, అటవీ అధికారులు పట్టుకున్నారు. దర్జాగా వెళ్తున్న వాహనాలను ఆపి విచారించగా అసలు వారి వెనుక ఎవరున్నారో బయటపడుతోంది. పట్టణంలో పేరుమోసిన బడా నాయకులు, వారి వెంట ఉండే చోటా నాయకుల పేర్లే వినిపిస్తున్నాయి. ఒకరు మాజీ కౌన్సిలర్, ప్రస్తుత కౌన్సిలర్ భర్త అయితే, మరొకరు కూడా ఇసుక దందాలో ఆరితేరిన వారే కావడం కొసమెరుపు. ఎక్కడ ఇసుక కొరత ఉన్నా కానీ వీరిద్దరిని సంప్రదిస్తే ఖచ్చితంగా ఇసుక దొరుకుతుందని జగమెరిగిన సత్యం. ఈ దందాలోనే వారు కోట్లకు పడగెత్తారనేది వాస్తవం. పెట్టుబడి లేని వ్యాపారం కావడంతో వచ్చిందంతా లాభమే అవుతోందని, ప్రభుత్వ ఖజానాకు పోవాల్సిన సొమ్ము ఇసుకాసరుల జేబుల్లో వచ్చి చేరుతోందని, అధికారులు మరింత కఠినంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు చెప్తున్నారు.




**- స్థానిక వాగుల నుంచి భారీగా ఇసుక తరలింపు...**

ఇసుక అవసరతను బట్టి ఇసుక అక్రమ రవాణా దారులు స్థానిక వాగులను టార్గెట్‌గా చేసుకొని ఇసుకను దర్జాగా తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. జిల్లాలోని చాతకొండ, అనిశెట్టిపల్లి, హేమచంద్రాపురం, ఎర్రగుంట, సుజాతనగర్ మండలంలోని లక్ష్మీదేవిపల్లితండా - సుజాతనగర్ మధ్యలో ఉన్న ఎదుళ్ళవాగు ఇలా సమీప వాగుల నుంచి రాత్రి సమయాల్లో వందల సంఖ్యలో రోజూ ఇసుకను తరలిస్తున్నారు. లైట్లు వేసి ఇసుక తవ్వితే ఎవరైనా పట్టుకుంటారేమోనని చిమ్మచీకటిలోనే ఇసుకను తరలించుకుంటున్నారు. ఒకవేళ ఎవరైనా వస్తే వారిని ఎలాగోలా బ్రతిమాలుకొని ట్రిప్పుల లెక్కనా లేదా వారానికి, లేదా నెలకు ఎంతోకొంత ఇచ్చుకుంటామని ఒప్పందం చేసుకొని మరీ ఇసుక రవాణాకు స్థానిక అధికారులే గ్రీన్‌సిగ్నల్ ఇస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఎవరైనా అడ్డు వస్తే "హలో... ఇవి ఎవరివో తెలుసుసా... దీన్ని ఎవరు నడిపిస్తున్నారో తెలుసా... భీమా... పవన్... అంటూ డ్రైవర్లు చెప్పకనే చెప్తుండటం కొసమెరుపు..."

**- ఇసుక అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టాలని ఆదేశించిన కలెక్టర్**

డిస్ట్రిక్ట్ లెవల్ స్యాండ్ కమిటీతో కలెక్టర్ సమావేశాన్ని నిర్వహించి జిల్లాలో అక్రమ ఇసుక రవాణా కాకుండా పూర్తిగా అరికట్టి ప్రభుత్వ ఖజానాకు ఆదాయాన్ని పెంచేలా చర్యలు తీసుకోవాలని చెప్పున్నారు. గోదావరి, కిన్నెరసాని నదులకు సంబంధించి మండలాల్లో నిర్వహించబడుతున్న కిన్నెరసాని నదులకు సంబంధించి మండలాల్లో నిర్వహించబడుతున్న ఇసుక రీచ్‌లలో ఇసుక లభ్యత నిల్వలపై తనిఖీలు చేసి నివేదికలు ఇవ్వాలని కలెక్టర్ సీరియస్‌గా హెచ్చరించినట్లు తెలుస్తోంది.

పాత రీచ్‌లతో పాటు ఇసుక లభ్యతను బట్టి కొత్త రీచ్‌లో ఏర్పాటుకు తగిన ప్రదేశాలను గుర్తించాలని ఆదేశించారు. ఇసుక రీచ్‌లో సీసీ కెమేరాలు ఏర్పాటు చేయాలని, వాటి మానిటరింగ్ అధికారులు ప్రతీరోజు పర్యవేక్షించాలని, ఇసుక రీచ్ చేరుకోవడానికి ఒకే రహదారి ఉండేలా క్లంచ్ ఏర్పాటు చేయాలని చెప్పినట్లు తెలుస్తోంది. పటిష్ట నిఘా పెడుతూ రాత్రి వేళల్లో ఇసుక అక్రమ రవాణా పూర్తిగా కట్టడి చేయాలని అధికారులను ఆదేశించడంతో అధికారులు ఇంకా పకడ్బందీగా ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు అధికారులు చరనయలు తీసుకోనున్నారు.

# గేదెల రుణగ్రస్తులపై జప్తునకు రంగం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి..)

కొంతమంది అగ్ర సామాజిక వర్గానికి చెందిన పెద్ద రైతులు చిన్న రైతులను బినామీలుగా పెట్టి, వారి పేరున రుణం మంజూరు చేయించుకుని, వారికి కొంత డబ్బు ముట్ట చెప్పి ఆ రుణ ఫలితాన్ని పొందినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరి కొంతమంది మృతి చెందిన వేరే గేదెల వద్ద నిలబడి ఫోటోలు తీసుకుని, వాటికి సంబంధించి ఇన్సూరెన్స్ క్లెయిమ్ చేసుకున్న సంఘటనలు కూడా ఉన్నాయనే ప్రచారం జోరుగా సాగుతోంది. రుణాలు పొందిన కొందరు కొన్ని ఆస్తులను తాకట్టుగా పెట్టగా, మరికొందరు రాజకీయ పలుకుబడిని ఉపయోగించి ఎటువంటి తాకట్టు లేకుండా రుణాలు పొందారని తెలుస్తోంది. సహకార బ్యాంకుల్లో పలుకుబడి కలిగిన పెద్ద రైతులు కొందరు ఈ రుణాలను అవకాశం ఉన్న మేరకు వినియోగించుకుని అప్పు చెల్లించకుండా, సాంకేతికంగా బినామీలే బాకీదారులుగా బ్యాంకుకు చిక్కే విధంగా చేశారనే ప్రచారం జరుగుతుంది. అంటే వీటిలో కూడా ఒక కుంభకోణం దాగి ఉందనే విషయం స్పష్టం అవుతోంది.

**-కొంత సమయం ఇప్పించాలని మంత్రి తుమ్మలను కోరుతున్న రైతులు**

ఇదిలా ఉంటే గేదెల రుణాలు తీసుకొని సబ్సిడీలు సమయానికి రాకపోవడంతో పూర్తిస్థాయి బాకీ చెల్లించడంలో ఇబ్బందులు పడిన కొంతమంది రైతులు తమ ఇండ్లు జప్తు చేయకుండా కొంతకాలం వెసులుబాటు కల్పించాలని రాష్ట్ర వ్యవసాయ సంక్షేభంలోకి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కోరుకుంటున్నారు. కొంత సమయం ఇస్తే బాకీ చెల్లిస్తామని ఆ రైతులు పేర్కొంటున్నారు. అయితే ఈ రుణాల విషయంలో అవకతవకలు జరిగాయని వస్తున్నటువంటి ఆరోపణలపై విచారణ జరిపితే అనేక అంశాలు తేటతెల్లం అవుతాయి.

# కోదాడ పిఎసిఎస్ చైర్మన్‌గా ఓరుగంటి శ్రీనివాస్‌రెడ్డి

కోదాడ రూరల్,(ప్రభాతవార్త):

కోదాడ పిఎసిఎస్ చైర్మన్ ఆవుల రామారావుపై ఇటీవల పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో కోర్టు స్టే అనంతరం నూతన చైర్మన్‌గా సోమవారం మండల పరిధిలోని గుడిబండ గ్రామానికి చెందిన ఒరుగంటి శ్రీనివాస్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. సోమవారంకోదాడ పిఏసిఎస్ కార్యాయలంంలో సూర్యాపేట డిఎస్ఓ పద్మ మొత్తం 12 మంది డైరెక్టర్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సంఘ సభ్యులందరి ఆమోదంతో శ్రీనివాస్ రెడ్డిని చైర్మన్‌గా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతుల సంక్షేమానికి కృషి చేస్తూ సంఘ అభివృద్ధికి తోడ్పడాలని చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డిని అభినందిస్తూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్ట్రర్లు ఇందిరా, పద్మజా, రవికుమార్, వైస్ చైర్మన్ బుడిగం నరేష్, మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు, మండల అధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతులపై జరిగిన కాల్పులకు నిరసనగా ట్రాక్టర్ ర్యాలీ

మునగాల ప్రభాతవార్త:

సోమవారం మునగాల గ్రామ రైతు సంఘం ఆధ్వర్యంలో ఇటీవల ఢిల్లీలో జరిగిన రైతు సంఘ ర్యాలీపై జరిగిన పోలీస్ కాల్పుల్లో మరణించిన రైతు శుభచరణ్ సింగ్ మృతికి నిరసనగా మునగాల మండల కేంద్రంలో ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో ఢిల్లీలో జరుగు రైతు సంఘం ఉద్యమాలకు అండగా ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, దేవరం వెంకటరెడ్డి, బుర్రి శ్రీరాములు, షేక్ సైదా చందా చంద్రయ్య, దేశి రెడ్డి, స్టాలిన్ రెడ్డి, గడ్డం వెంకన్న, దేవరం శ్రీనివాస్ రెడ్డి, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి గడ్డం వినోద్, రైతు సంఘం నాయకులు కాసర్ల వెంకట్, గ్రామ శాఖ కార్యదర్శి కిన్నెర వెంకన్న, సిఐటియు నాయకులు బచ్చలకూర స్వరాజ్యం తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి సీనియర్ నాయకుడు వెంకటప్పయ్య గుండెపోటుతో మృతి

## పలువురు నాయకులు ఘన నివాళి



*కొణిజర్ల, ఫిబ్రవరి26,ప్రభాతవార్త:*
మండల పరిధిలో పెద్దగోపతి గ్రామానికి చెందిన ప్రముఖ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకఉడు ఎల్లాటి వెంకటప్పయ్య(97) సోమవారం గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న టిడిపి శ్రేణులు జిల్లావ్యాప్తంగా వివిధ పార్టీల నాయకులు పెద్దగోపతి గ్రామంలోని వెంకటప్పయ్య భౌతికఖాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి నేటి వరకు జిల్లాస్థాయిలో పార్టీ బోలపేతానికి ఎనలేని కృషి చేశారని, నిబద్ధత గల మహానాయకుడని, ఆయన ఆశయాల కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని, ఆయన సేవలను కొనియాడారు. నివాళులు అర్పించిన వారిలో ఖమ్మం జిల్లా పార్లమెంటు అధ్యక్షులు డాక్టర్ రామనాధన్, హరీష్, కొండబాల కరుణాకర్, మోత్కూరు వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు తాతా సుధాకర్‌రావు, చింతకాని సాహిదీనదన్, తల్లాడ అధ్యక్షులు కూచిపూడి వెంకటేశ్వరరావు, తాళ్లూరు అప్పారావు, ప్రధాన కార్యదర్శి కేతినేని నరేష్, తాళ్లూరి అప్పారావు, కాంగ్రేస్ పార్టీ నాయకులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా అధ్యక్షులు పోట్ల నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ సూరంపల్లి రామారావు, వడ్డే నారాయణరావు, కోసూరి శ్రీనివాసరావు, స్థానిక కొణిజర్ల మండల ఎంపిపి గోసు మధు, శ్రీను, వెంకటేశ్వర్లు, పువ్వాడ నాగేశ్వరరావు, దొండపాటి రమేష్, ఎర్రా బాబు, బొంతు రాంబాబు, చెరుకుమల్లి కుటుంబరావు, నరసయ్య, కొండబాల కోటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే చంద్రావతి, మంకెన్న రమేష్, శ్రీను, గొల్లపూడి హరికృష్ణ, ఆమ్ ఆద్మీ అధ్యక్షులు స్వర్ణ సుబ్బారావు, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు, బంధువులు ఉన్నారు.

# సరిహద్దు లింకు రహదారికి మోక్షం లేనట్లేనా...

### బోనకల్, చింతకాని, వైరా మండల గ్రామాలను కలిపే రహదారి
### రెండున్నర కిలోమీటర్లు నిర్మిస్తే వైరా మండలంలోకి ప్రవేశం
### నిత్యం పది గ్రామాల ప్రజలు ప్రయాణించే పరిస్థితి -పాలకులు చొరవ చూపాలని విజ్ఞప్తి





*చింతకాని, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త*
బోనకల్–చింతకాని మండలాలకు సంబంధించిన పాతర్లపాడు గాంధీబొమ్మ సెంటర్ నుంచి గోవిందాపురం వెళ్లే లింక్ రహదారికి సరిహద్దు లింక్ రహదారి అయిన నాగులవంచ, రామాపురం గ్రామాలను కలిసే డొంకను రెండున్నర కిలో మీటర్ల వరకు మర్మమత్తులు చేపట్టి బిటి రోడ్డు నిర్మిస్తే నేరుగా వైరా మండలంలోకి ప్రవేశించవచ్చని ఆయా పరిసర ప్రాంత ప్రజలు కోరుతున్నారు. నాగులవంచ, లక్ష్మిపురం, గోవిందాపురం గ్రామాలకు అతి ప్రాముఖ్యమైన ఈ లింక్ రహదారికి ఇప్పట్లో మోక్షం లేనట్లే కనిపిస్తుంది. చింతకాని, బోనకల్ మండలాలకు సరిహద్దు ప్రాంతమైన నాగులవంచ, రామాపురం పొలిమేర డొంక అభివృద్ధికి నోచుకోవడం లేదు. ఈ రహదారి గుండా వందల సంఖ్యలో రైతులు, కూలీలు, ట్రాక్టర్లతో నిత్యం రద్దీగా ఉంటుంది. ఈ డొంక రామాపురం పొలిమేర నుంచి మొదలై పొద్దుటూరు, తూటికుంట్ల గ్రామాలకు ఆనుకుని ఉన్న వైరా మండలం అష్టగుర్తి, గొల్లన్‌పాడు గ్రామాలకు వెళ్లుతుంది. ఈ డొంకకు గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు ముఖ్యమంత్రి హాయాంలో ఎన్ఆర్ఈజీఎస్, జన్మభూమి పథకాల ద్వారా సుమారు 80 లక్షల రూపాయలతో రహదారి నిర్మాణం చేపట్టడం జరిగిందని ఈ ప్రాంత వాసులు చెబుతున్నారు. నాగులవంచ, రామాపురం, పాతర్లపాడు, లక్ష్మిపురం, గోవిందాపురం గ్రామాల రెవెన్యూ పరిధిలో ఉన్నటువంటి సుమారు 600 ఎకరాల భూమికి రహదారి కావడంతో నిత్యం వ్యవసాయకూలీలు, రైతులతో రద్దీగా ఉంటుంది. గ్రావెల్ రోడ్డు కావడంతో వర్షం పడితే రైతులు మోకాలు లోతు బురద ఉండడంతో మోటారు సైకిళ్లు, ట్రాక్టర్లు, ఎడ్ల బండ్లు పోవాలంటే నానా అవస్థలు పడే దుస్థితి ఏర్పడిందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లింక్ రహదారి మరమ్మతులు నిమిత్తం నిధులను కేటాయించి బిటి రోడ్డు వేస్తే తద్వారా బోనకల్, చింతకాని మండల ప్రజలు వైరా మండలాలకు ప్రయాణం చేసేందుకు అతి దగ్గరగా ఉంటుందని స్థానికులు తెలుపుతున్నారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి ఈ లింక్ రహదారికి నిధులు మంజూరు చేసి బిటి రోడ్డు వేయాలని మరమ్మతులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

# గ్రామీణ ప్రాంత విద్యార్థుల ప్రతిభ

*ముదిగొండ,ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :*
భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ముదిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 15న జరిగిన మండల స్థాయి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా అధ్యక్షులు పోనుకుల సుధాకర్ మాట్లాడుతూ.... త్వరలో జరగనున్న పబ్లిక్ పరీక్షలకు సిద్ధం చేసేందుకే ఎస్ఎఫ్ఐ 10వ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నది విద్యార్థులఅ సమస్యల పరిష్కారానికి అనునిత్యం పోరాటాలతో ముందుకు వెలుతున్న ఎస్ఎఫ్ఐ విద్యార్థులు చదువులో ముందుండాలని కోరుకుంటూ ఈ నెల 15న మండల స్థాయి ప్రైవేట్ ప్రభుత్వ విద్యార్థిని విద్యార్థులు ఈ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. అనంతరం మండల స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 5గురు విద్యార్థులు ఈ నెల 27న ఖమ్మం కేంద్రంగా జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ ఎంపిక అయినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి టాఎలంట్ టెస్ట్‌లు అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయబహుమతలతో పాటు హాజరైన ప్రతి విద్యార్థికి ప్రత్యేక కన్సోలేషన్ బహుమతులు ఉంటాయన్నారు.

– ముదిగొండ మండల స్థాయి టాలెంట్ టెస్ట్ విజేతలు వీరే....

చందు 92మార్కులు సాయి మెరిటీన్స్, మనోశ్రీ 70మార్కులు జిల్లా పరిషత్ ముదిగొండ, రమ్య 65మార్కులు జడ్పీహెచ్ఎస్ మేడపల్లి, డి ఇందు 62మార్కులు ఎడవల్లి స్కూల్, ఉమానందిని 60మార్కులు వల్లభి గిరిజన బాలికల పాఠశాల విద్యార్థులు విజేతలుగా నిలిచారు.

## గంగమ్మతల్లి జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే బీఎల్ఆర్

*వేములపల్లి ప్రభాతవార్త:*
వేములపల్లి మండల కేంద్రం శివారులో యాదవుల ఆరాధ్య దైవంగా పూజలందుకుంటున్న శ్రీ గంగమ్మ తల్లి జాతర ఉత్సవం సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. గంగమ్మ జాతరలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్‌లు పాల్గొని గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తమ్మడబోయిన అర్జున్, పొదిల శ్రీనివాస్, పుట్టల సునీత కృపయ్య, బుసిరెడ్డి వెంకట్ రెడ్డి, నగవెల్లి మధు, రవీందర్ రెడ్డి, పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## హెడ్‌కానిస్టేబుల్ కుటుంబానికి చెక్కును అందజేసిన జిల్లా ఎస్పీ



*కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 26 - ప్రభాతవార్త:*
కొమరారం పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ అనారోగ్యానికి గురై గత ఏడాది సెప్టెంబర్ నెలలో మరణించిన హెడ్ కానిస్టేబుల్ సైదేశ్వరరావు కుటుంబానికి సోమవారం జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు తన కార్యాలయంలో రూ.60 వేలు చెక్కును అందజేశారు. పోలీస్‌శాఖలో నిరంతరం విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది తమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ద వహించాలని సూచించారు. మరణించిన పోలీసుల కుటుంబాలకు అండగా ఉంటామని, ప్రభుత్వం తరపున మరణించిన పోలీసుల కుటుంబాలకు అందాల్సిన అన్ని రకాల ప్రతిఫలాలను త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు, కారానయలయ సూపరింటెండెంట్ సత్యవతి, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.


## అక్రమంగా తరలిస్తున్న ఇసుక టిప్పర్‌ను పట్టుకున్న అటవీ అధికారులు



*లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 26 - ప్రభాతవార్త:*
మండలంలోని చాతకొండ పంచాయతీ పరిధిలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్‌ను ఫారెస్టు సిబ్బంది పట్టుకున్నారు. ఫారెస్టు అధికారులను చూసిన టిప్పర్ డ్రైవర్ టిప్పర్ మరమ్మతులకు గురిఐనట్లుగా నటిస్తూ టిప్పర్‌ను రోడ్డుపైన వదిలేసి పరారయ్యాడు. ఈ విషయాన్ని గమనించిన అటవీ అధికారులు, సిబ్బంది టిప్పర్‌ను సెంట్రల్ పార్కుకి తరలించారు. కేసు నమోదు చేసినట్లు ఎఫనఆర్‌వో సురేష్ తెలిపారు.

## గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టి ఇద్దరు వ్యక్తులకు గాయాలు

*దమ్మపేట ఏజెన్సీ, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:*



మందలపల్లి గ్రామానికి చెందిన కటారి నాగు, పుల్లయ్య అనే వ్యక్తులు ద్విచక్రవాహనంపై దమ్మపేట నుండి మందలపల్లి వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టి తీవ్రగా యాలైన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. వీరి పరిస్థితి విషమించడంతో స్థానికులు అంబులెన్స్ ద్వారా ఖమ్మం వైద్య శాలకు తరలించినట్లు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి వుంది.




# నేటి నుండి మారాయిగూడెం జాతర ప్రారంభం

-ఐదు రోజులు అంగరంగ వైభవంగా జరగనున్న మహాఘట్టం
-అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యేందుకు విస్తృతప్రచారం
-భక్తుల సౌకర్యాలకై ఏర్పాట్లు పూర్తి
-భారీగా తరలి రానున్న ఇతర రాష్ట్రాల భక్తులు, ప్రముఖులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

మినీ మేడారంగా భాసిల్లుతున్న దుమ్ముగూడెం మండలంలోని మారాయిగూడెం గ్రామంలో గల ఆదివాసీ గిరిపుత్రుల ఆరాధ్యదైవం, కోరిన కోరికలు తీర్చే మహాతల్లి, భక్తుల కొంగు బంగారమైన శ్రీసమ్మక్కసారలమ్మల జాతర నేటి నుండి ప్రారంభం కానుంది. ఆదివాసీల ఇలవేల్పు దేవతలైన ఈ అమ్మవారి జాతర వేడుకల్లో మండలానికి చెందిన భక్తులే కాక ఇతర రాష్ట్రాలైన ఛత్తీస్‌ఘడ్, ఆంధ్రప్రదేశ్, ఒడిస్సా, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల నుంచి సైతం భక్తులు వచ్చి మొక్కులు సమర్పించుకోనున్నారు.



సమ్మక్క సారలమ్మల భక్తులందరికి మేడారం జాతర విషయం తెలిసేలా శ్రీసమ్మక్క -సారలమ్మ జాతర నిర్వహణ కమిటీ ఆటోలలో మైక్‌ల ద్వారా, వివిధ బాషల్లో వాల్‌పోస్టర్‌ల ద్వారా విస్తృతం ప్రచారం చేపట్టారు. దేవరబాలులుగా సోడి శాంతమ్మ, సోడి అచ్చమ్మలు జాతర విధివిధానాలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. మంగళవారం మండమేలుగుట ఘట్టం ద్వారా జాతర ప్రారంభం కానుంది. మరుసటి రోజైన ఈ నెల 28వ తేదీన ఒక్కపొద్దు రాత్రి గంటలకు దేవత నిశానులు, సారలమ్మ గద్దెలపైకి చేరుకుంటారని, 29వ తేదీ నిండు జాతర మధ్యాహ్నం 12 గంటలకు వన దేవత గుడికి వస్తుందని, సాయంత్రం 4 గంటలకు తల్లి దేవత గుట్ట నుండి గుడికి వస్తుందని తెలియజేశారు. మార్చి 1వ తేదీన శంకు వందుగ ఘట్టమని, భక్తులందరికి దేవ,దేవతల దర్శనం భాగ్యం కలుగునని, మార్చి 2వ తేదీన వన దేవతలు తిరిగి గమ్యస్థానాలకు చేరుతారని వివరించారు. కావున అమ్మవార్లను దర్శించుకునేందుకు వివిధ రాష్ట్రాల నుండి భక్తుల రాకను దృష్టిలో ఉంచుకుని జాతర కమిటీ, అధికార యంత్రాంగం సమన్వయంతో శ్రీసమ్మక్క సారక్క దేవస్థాన ఆవరణంలో చలువ పందిళ్ళు, గద్దెలకు రంగులు, త్రాగునీరు, సాగునీరు, బస చేయుటకు గాను ప్రత్యేక స్థలం తదితర వసతులను కల్పించనున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు తలెత్తకుండా పటిష్ట చర్యలను చేపట్టనున్నారు. ముఖ్యంగా జాతర సందర్భంగా ఆదిమ జాతుల సాంస్కృతిక నృత్యాలతో గిరిబిడ్డలు భక్తులకు పరవశింపజేస్తారు. పచ్చని వాతావరణంలో ఆదివాసీల ఉత్సాహభరిత నృత్యాల నడుమ కోలాహలంగా జరిగే అమ్మవారి జాతరలో పాల్గొనేందుకు భక్తులు మక్కువ చూపుతారు. అదేవిధంగా కోరిన కోరికలు తీర్చే అమ్మవార్ల వద్దకు అనేకమంది ప్రముఖులు, ప్రభుత్వ, రాజకీయ ప్రముఖులు సైతం పాల్గొని మొక్కులు సమర్పించుకోనున్నారు. వీరి రాక కొరకు పోలీసులు బందోబస్తును సైతం ఏర్పాటు చేశారు.

## నేటి నుండి హాస్టల్ వర్కర్‌ల సమ్మె - సీఐటీయూ

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని పోస్టు మెట్రిక్ ద్వారా హాస్టల్స్ (ఇంటర్, డిగ్రీ, పీజీ విద్యార్థుల హాస్టల్స్)లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ వర్కర్లకు 18 నెలలుగా వేతనాలు లేవని, బకాయి వేతనాలు చెల్లించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో పలు రూపాల్లో ఆందోళన పోరాటాలు నిర్వహించారు. అనేకమార్లు కాంగ్రెస్ ప్రభుత్వంలో సైతం పలువురు మంత్రులకు వినతిపత్రాలు అందజేసినప్పటికి ఫలితం లేకపోవడంతో 27వ తేదీ నుండి ఔట్‌సోర్సింగ్ వర్కర్లు, డైలీవేజ్ వర్కర్ల నిరవధిక సమ్మె చేయనున్నట్లు సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కే.బ్రహ్మచారి తెలియజేశారు. మునుమ్మె వల్ల తలెత్తే ఇబ్బందులకు రాష్ట్ర ప్రభుత్వం, గిరిజన సంక్షేమ అధికారులే బాధ్యత వహించాలని పేర్కొన్నారు. మార్చి నెలలోనే 10వ తరగతి విద్యార్థులకు సైతం వార్షిక పరీక్షలు జరగనున్నాయని, పరీక్షల సమయంలో సమ్మె చేయడం ఆశ్రమ పాఠశాలలో సైతం వంటలు పూర్తిగా బంద్ అవుతాయని, కావున ప్రభుత్వం స్పందించి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

## అక్రమంగా మట్టి తరలిస్తున్న క్రొక్కిలెన్, ట్రాక్టర్ సీజ్

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలం పెద్దనల్లబెల్లి గ్రామంలో అక్రమంగా మట్టి తోలకాలు నిర్వహిస్తున్న ఒక క్రొక్కిలెన్, ట్రాక్టర్‌ను దుమ్ముగూడెం రెవెన్యూ అధికారులు సోమవారం సీజ్ చేశారు. దుమ్ముగూడెం తహసిల్దార్ చంద్రశేఖర్‌రావు ఆదేశాలతో రెవెన్యూ సిబ్బంది పెద్దనల్లబెల్లి గ్రామసమీపంలో అక్రమంగా మట్టి తవ్వుతున్న ప్రొక్కిలెన్, ట్రాక్టర్‌లను అదుపులోకి తీసుకున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు చేపడుతున్నా ప్రొక్కిలెన్, ట్రాక్టర్‌ను దుమ్ముగూడెం రెవెన్యూ కార్యాలయానికి తరలించారు.

## మదర్‌థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదానం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో భద్రాచలం పట్టణ భగవాన్‌దాస్ కాలనీకు చెందిన 12నెలల బాబుకు అయిన కాంపాటి ప్రజిత్‌కు అనారోగ్యం కారణంగా చిన్నపిల్లల వార్డులో చికిత్స పొందుతుండగా రక్తపరిమాణం తక్కువగా ఉండడంతో వైద్యులు అత్యవసరంగా రక్తం ఎక్కించాలని సూచించారు. దీంతో కుటుంబసభ్యులు మదర్‌థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్‌ను ఆశ్రయించగా ట్రస్ట్ సభ్యుడు సురేష్‌రెడ్డి ఏబీ పాజిటివ్ రక్తాన్ని దానం చేసి ఆదుకున్నారు. అదేవిధంగా రేవతి చిన్నపిల్లల ఆసుపత్రిలో ములుగు జిల్లా వెంకటాపురం మండలం పాత్రపురం గ్రామానికి చెందిన 8 సంవత్సరాల గల బాబు అయిన స్టీవెన్ చికిత్స పొందుతుండగా రక్తపరిమాణం తక్కువగా ఉండడంతో ట్రస్ట్ సభ్యుడు గాంధీ ఏ పాజిటివ్ రక్తాన్ని దానం చేశారు. ఈ సందర్భంగా రక్తదాతలకు ట్రస్ట్ నిర్వాహకుడు కొప్పుల మురళి అభినందించారు.

## గర్భిణీలకు సామూహిక సీమంతాలు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :




ఐటీసీ ఎమ్మెస్కె మమత సంస్థ హెచ్ఐఎంఎస్ ఆధ్వర్యంలో బూర్గంపహాడ్ మండలం ఇరవెండిలో గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతాలు, చిన్నపిల్లలకు అన్నప్రాసాదం నిర్వహించారు. ఐటీసీ సహకారంతో మమత సంస్థ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలలో అనీమియా నివారణ, పోషకాహారం తీసుకోకపోవడం వల్ల పిల్లలలో పెరిగే న్యూట్రిషన్ లోపం గురించి తెలియజేశారు. వాటి నివారణకు గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌జీవో స్టాఫ్ జారిన, హరిప్రియ, అంగన్‌వాడీ వర్కర్ మేరీ, ఆశ వర్కర్, సీత తదితరులు పాల్గొన్నారు.

## రేషన్‌బియ్యం పట్టివేత

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండల పరిధిలో పెద్దకమలాపురం గ్రామంలో ఒక ఇంట్లో అక్రమంగా దాచి ఉంచిన మూడు క్వింటాల రేషన్‌బియ్యాన్ని దుమ్ముగూడెం పోలీసులు సోమవారం పట్టుకున్నారు. ఒడిస్సా రాష్ట్రానికి చెందిన రతన్‌బిశ్వాల్ అనే వ్యక్తి రేషన్‌బియ్యాన్ని సేకరించి పెదకమలాపురంలో దాచి ఉంచాడనే సమాచారం మేరకు దుమ్ముగూడెం సీఐ అశోక్ ఆదేశాలతో ఎస్సై కేశవరావు దాడి చేసి పట్టుకున్నారు. పట్టుకున్న రేషన్‌బియ్యాన్ని దుమ్ముగూడెం రేషన్‌షాపుకు తరలించారు. సంబంధిత విషయమై సివిల్‌సప్లై అధికారులకు సమాచారం అందించి రేషన్‌బియ్యాన్ని అప్పగించారు. దీంతో సివిల్‌సప్లై అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మార్చి 3న ఆంధ్రలోని శ్రీరామగిరిలో రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం మార్చి 03వ తేదీన హిందూ ధర్మ ప్రచారంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరిసీతారామరాజు జిల్లాలోని వి.ఆర్.పురం మండలం శ్రీరామగిరి నందు గల శ్రీసుందర సీతారామచంద్రస్వామి వారి ఆలయం నందు శ్రీస్వామి వారి కళ్యాణం జరగనుంది. ఈ నేపథ్యంలో శ్రీస్వామి ప్రచార రథంలో ఉత్సవమూర్తులు పయనమవ్వనున్నట్లు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి సోమవారం ఒక ప్రకటన ద్వారా వెల్లడించారు.

## ఐటిడిఏ పీవో బదిలీని నిలిపివేయాలంటూ రాస్తారోకో, ర్యాలీ

ఏటూర్‌నాగారం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:



స్థానిక ఐటిడిఏ పీవో అంకిత్ బదిలీని నిలిపివేయాలంటూ నాయకపోడు, తుండుం దెబ్బ మహిళా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై నిరసన ర్యాలీ చేపట్టి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసీ మహిళలు మా పీవో మాకే కావాలి, పీవో బదిలీని రద్దు చేయాలంటూ నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ గిరిజన గ్రామాల అభివృద్ధి మరియు గిరిజనుల సంక్షేమం కోసం నిత్యం పాటు పడే వ్యక్తి పీవో అంకిత్ అని, అలాంటి వ్యక్తిని ప్రభుత్వం అకారణంగా బదిలీ చేయడం బాధాకరమన్నారు. వెంటనే మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ స్పందించి పీవో బదిలీ నిలిపివేయాలన్నారు. అనంతరం ఐటిడిఏ ఏపీవో వినిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ మహిళా సంక్షేమ పరిషత్ గౌరవ అధ్యక్షులు బడే సులోచన, ప్రధాన కార్యదర్శి శమంతకమణి, ఆదివాసీ గిరిజన మహిళలు పాల్గొన్నారు.



# పల్స్‌పోలియోపై శిక్షణ కార్యక్రమం

<u>*మధిరరూరల్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:*</u>
వచ్చేనెల మూడోతేదీన దేశవ్యాప్తంగా నిర్వహించనున్న పల్స్‌పోలియో కార్యక్రమంపై సోమవారం మండల పరిధిలోని మాటూరుపేట పీహెచ్‌సీలో అంగన్‌వాడీ టీచర్లు, వైద్యసిబ్బంది, వలంటీర్లకు వైద్యాధికారి డాక్టర్ వీరబాబు శిక్షణనిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేషనల్ ఇమినైజేషన్ డే కార్యక్రమంలో భాగంగా అప్పుడే పుట్టిన బిడ్డ మొదలుకొని ఐదు సంవత్సరాల్లోపు పిల్లలందరికి పోలియో చుక్కలు వేయించుకొనేలా గ్రామాల్లో అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. మార్చి 3వతేదీన పలు సెంటర్లలో పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని, నాలుగైదు తేదీల్లో ఇంటింటికి తిరిగి పిల్లలకు పల్స్‌పోలియో చుక్కలు వేయటం జరుగుతుందన్నారు. ఈ



కార్యక్రమంలో వైద్యసిబ్బంది సుభాషిణి, శరత్‌బాబు, భాస్కర్‌రావు, మరియరాణి, కిరణ్‌బాబు, అంగన్‌వాడీ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

### పల్స్‌పోలియోపై కళాజాత

మండల పరిధిలోని దెందుకూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఖమ్మంపాడు గ్రామంలో సోమవారం ఆరోగ్య పర్యవేక్షకుడు లంకా కొండయ్య ఆధ్వర్యంలో పల్స్‌పోలియో కార్యక్రమంపై



కళాజాత నిర్వహించారు. ఐదు సంవత్సరాల్లోపు పిల్లలందరికి పోలియో వేయించాలని పాటల రూపంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈవో గోవిందు, హెల్త్ విజిటర్ బి.కౌసల్య, ఏఎన్ఎం భారతి, నాగమణి, అంగన్‌వాడీ టీచర్ మువ్వా పద్మావతి, ఆశకార్యకర్తలు నాగూర్‌బీ, నాగమణి, ఐకేపీ, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

# మూడు ఆర్‌యూబీ ప్రారంభోత్సవాలు శుభపరిణామం

<u>*మధిరరూరల్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:*</u>
మధిర మండల పరిధిలోని తొండలగోపారం, బయ్యారం, దెందుకూరు గ్రామాల్లోని రైల్వే ట్రాక్‌ల కింద మూడు ఆర్‌యూబీ ప్రారంభోత్సవాలు చేయటం శుభపరిణామం అని జడ్పీచైర్మన్ లింగాల కమల్‌రాజ్ పేర్కొన్నారు. సోమవారం తొండలగోపారంలో నూతనంగా నిర్మించిన ఆర్‌యూబీ బ్రిడ్జిని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వే వ్యవస్థలో అనేక మార్పులు





జరుగుతున్న క్రమంలో ఆర్‌యూబీల నిర్మాణం, ఫ్లైవోవర్ల నిర్మాణం, మూడో రైల్వేట్రాక్ నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. తొందరల్లోనే పనులు పూర్తయి ప్రజలకు వినియోగంలోకి రావాలని కోరుకుంటున్నానన్నారు. ఇదేవిధంగా భవిష్యత్‌లో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. అలాగే బయ్యారం గ్రామంలో ఆర్‌యూబీ బ్రిడ్జిని రైల్వే ఏడీఆర్ఎం శ్రీనివాస్, దెందుకూరు వద్ద అండర్ బ్రిడ్జిని రైల్వే సీనియర్ ఇంజనీర్ రామకృష్ణ ప్రారంభించారు. బయ్యారం గ్రామంలో జరిగిన బ్రిడ్జి ప్రారంభోత్సవం సందర్భంగా జీవీ అకాడమీ స్కూల్ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు మునిసిపల్ చైర్‌పర్సన్ మొండితోక లత బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ మెండెం లలిత, మునిసిపల్ వైస్‌చైర్‌పర్సన్ శీలం విద్యాలత వెంకటరెడ్డి, మునిసిపల్ కౌన్సిలర్లు వరలక్ష్మి ఓంకార్, మేడికొండ కల్యాణి కిరణ్,



మాజీ ఆత్మకమిటీ చైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పండుగలు భక్తి భావాన్ని, మానసిక ఉల్లాసాన్ని పెంపొదిస్తాయి



<u>*శాలిగౌరారం ప్రభాతవార్త:*</u>
గ్రామ దేవతల పండుగలు భక్తి భావాన్ని, మానసిక ఉల్లాసాన్ని పెంపొదిస్తాయని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. సోమవారం శాలిగౌరారం మండలం తిరుమలరాయినిగూడెంలోని శ్రీ గంగ దేవమ్మ ఆలయంలో జరుగుతున్న శివ గంగ పంచమ బ్రహ్మోత్సవాలలో ఎమ్మెల్యే మందుల సామేల్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. భోనం ఎత్తుకొని ప్రదర్శన చేశారు. ఆలయ కమిటీ వారికి రూ.10వేలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ దేవతల పండుగలతో గ్రామాలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కందాల సమరం రెడ్డి, చింత ధనుంజయ్, వడ్లకొండ పరమేష్, ఆలయ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పెంబళ్ల బిక్షం, చీమల మల్లయ్య, ఉపాధ్యక్షులు సింగరి రాములు, కార్యదర్శి చిర్రబోయిన శ్రీనివాస్, పెద్ద గొల్ల చీమల ఐలయ్య, సారె గొల్ల కడారి అంజయ్య, సభ్యులు బొల్లికొండ శ్రీరాములు, బొడ్డు పెద్ద మల్లయ్య, చీమల రామస్వామి, లింగమల్లు, సత్తయ్య, కొమరయ్య, బొల్లికొండ గణేష్, కడారి యాదగిరి, మేడబోయిన నర్సిహ్మా పాల్గొన్నారు.


# గ్రేస్ సర్వీస్ వారిచే బోరింగ్ ఏర్పాటు



<u>*బోనకల్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త*</u>
మండలంలోని గోవిందాపురం (ఎల్)లో గ్రేస్ సర్వీస్ సంస్థ వారిచే గోవిందాపురం మెయిన్ రోడ్డు పక్కన హైస్కూల్ దగ్గరలో ఉన్న ప్రజలకు నీటి అవసరాల దృష్ట్యా 50వేల రూపాయలతో బోరింగ్ పంపును ఏర్పాటు చేశారు. సర్పంచ్ ఉమ్మినేని బాబు, పంచాయతీ కార్యదర్శి వెంకట రమణ బోర్‌ను సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యుడు కళ్యాణపు నాగేశ్వరరావు, తమ్మారపు బ్రహ్మయ్య, పొన్నం నాగేశ్వరరావు, సాధం కొండలు, ముత్తారపు వెంకటి, గ్రామస్తులు, పంచాయతీ సిబ్బంది రాము, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాశీవిశ్వనాథేశ్వర స్వామి దేవస్థానానికి రూ.50వేలు విరాళం

<u>*శాలిగౌరారం ప్రభాతవార్త:*</u>
మండలం గురజాలలోని శ్రీ అన్నపూర్ణ సమేత కాశీవిశ్వనాథేశ్వర స్వామి వారిని ఆలయాన్ని లయ కమిటీ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి దర్శించుకుని నూతన ఆలయ నిర్మాణానికి రూ.50వేలు విరాళాన్ని అందించారు.ఆలయ అభివృద్ధికి నిర్మాణంకి తన వంతు కృషి చేస్తానన్నారు. శ్రీ గంగా భవాని ఉమామహేశ్వర దేవస్థానం 7 నుండి 11వ తేదీవరకుజరిగేబ్రహ్మోత్సవాలజాతరకు ఆహ్వానించారు.




# పీహెచ్‌సీల్లోనే గర్భిణీలు సుఖప్రసవాలు చేయించుకోవాలి



<u>*మధిరరూరల్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:*</u>
గర్భిణీలు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే సుఖప్రసవాలు చేయించుకోవాలని దెందుకూరు వైద్యాధికారి డాక్టర్ పృథ్వీరాజ్‌నాయక్ కోరారు. సోమవారం ఉదయం పీహెచ్‌సీలో ఇద్దరు గర్భిణీస్త్రీలకు సుఖప్రసవాలు చేయగా ఇద్దరికి మగబిడ్డలు జన్మించారు. తల్లులు, బిడ్డలు ఆరోగ్యంగా ఉన్నారని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీలు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు చేయించుకోవాలన్నారు. ఈ పీహెచ్‌సీలో ప్రతినెలా సుఖప్రసవాలు నిర్వహిస్తున్న వైద్యాధికారి డాక్టర్ పృథ్వీరాజ్‌నాయక్, డాక్టర్ హేమలత, వైద్యసిబ్బందిని ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది రజిని, అనూష, సృజన తదితరులు పాల్గొన్నారు.

# వీధి వ్యాపారులకు గొడుగుల పంపిణీ



<u>*మధిరరూరల్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:*</u>
మధిరలోని తోపుడుబండ్లు, చిరు వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్న దాదాపు 200మంది వీధి వ్యాపారులకు సోమవారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తనయుడు సూర్యవిక్రమాదిత్య గొడుగులు పంపిణీ చేసి తన ఔధార్యాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, ఏఎంసీ మాజీ చైర్మన్ రంగా హన్మంతరావు, కౌన్సిలర్ కోనా ధనికుమార్, కాంగ్రెస్ నాయకులు తూమాటి నవీన్‌రెడ్డి, దుంపా వెంకటేశ్వర్‌రెడ్డి, వంశీకృష్ణ, షేక్.బాజీ, పారుపల్లి విజయ్‌కుమార్, యర్రగుంట లక్ష్మీ రమేష్, యన్నం కోటేశ్వరరావు, టీవీరెడ్డి, కోటా డేవిడ్, గొల్లమందల శ్రీనివాస్, ఆదిమూలం శ్రీనివాస్, బొల్లెద్దు రాజేంద్ర, పగిడిపల్లి డేవిడ్, రావిరాల సత్యనారాయణ, మైలవరపు చక్రీ, కర్నాటి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డుకు జడ్పీచైర్మన్ కమల్‌రాజ్ శంకుస్థాపన

<u>*మధిరరూరల్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:*</u>



మండల పరిధిలోని ఇల్లూరు గ్రామంలో ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు తన కోటా నుంచి మంజూరైన రూ. పది లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణానికి సోమవారం జడ్పీచైర్మన్ లింగాల కమల్‌రాజ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కమల్‌రాజ్ మాట్లాడుతూ ఎంపీ నామా నాగేశ్వరరావు చొరవతో గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, నాయకులు రావూరి శ్రీనివాసరావు, రవి, అయితం ప్రసాద్, రంగిశెట్టి కోటేశ్వరరావు, కొఠారి రాఘవరావు పాల్గొన్నారు.

## ఏరియావర్క్‌షాప్ హెచ్‌వోడీతో మాట్లాడిన రజాక్

*కొత్తగూడెం, ఫిబ్రవరి 26 - ప్రభాతవార్త:*



సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని ఏరియా వర్క్‌షాప్‌లో వర్క్‌షాప్ హెచ్‌వోడీ టి. శ్రీకాంత్‌ను ఐఎన్టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ సోమవారం కలిశారు. గౌతంపూర్‌లోని కమ్యూనిటీ హాల్‌ను గత ఐదు నెలల క్రితం రెన్యువేషన్ ఫాల్ సీలింగ్, టైల్స్, ఫ్లోర్, ఏసీకి సంబంధించిన వైరింగ్ పనులన్నీ పూర్తి చేయడం జరిగిందని, ఏసీలు మాత్రం ఏర్పాటు చేయలేదని, రాబోయే రోజుల్లో ఎండలు బాగా ముదురుతున్నందున శుభకార్యాలకు, పెళ్లి, రిసెప్షన్లకు ఇబ్బంది కలగకుండా ఏసీ సౌకర్యం కల్పించాలని కోరారు.

## ఎస్ఆర్ఆర్ ఆధ్వర్యంలో పుస్తకాలు పంపిణీ



*కొత్తగూడెం అర్బన్, ఫిబ్రవరి 26 - ప్రభాతవార్త:*

శ్రీరాముల రాయమల్లు స్వచ్ఛంద సంస్థ (ఎస్ఆర్ఆర్) ఆధ్వర్యంలో చదువుకోవడానికి బుక్స్ లేక బాధపడుతున్న నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థినికి డిగ్రీ పుస్తకాలు, క్వశ్చన్‌బ్యాంక్స్ వితరనగా అందించారు. 12వ వార్డు సీఆర్పీ క్యాంపులో ఎస్కే షాహిన్‌కు వీటిని అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీరాముల విశ్వనాథ్ లక్ష్మీ, స్వప్న, వెంకట్, పురుషోత్తం, నవీన్‌లు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులకు రెండు రోజుల శిక్షణా తరగతులు

*పాల్వంచ అర్బన్, ఫిబ్రవరి 26 - ప్రభాతవార్త:*



నేడు, రేపు రెండు రోజులు గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు శిక్షణా తరగతులు ఉదయం 10 గంటల నుంచి మద్యాహ్నం ఒంటిగంట వరకు ఆశ్రమ ఉన్నత పాఠశాల పాల్వంచలో నిర్వహిస్తున్నట్లు దమ్మపేట సహాయ గిరిజన అభివృద్ధి అధికారి చంద్రమోహన్ తెలిపారు. ఈ రెండు రోజుల శిక్షనా తరగతుల్లో విద్యార్థులకు గణితం, ఆంగ్లం, తెలుగు విషయాలలో విద్యా సామర్థ్యాలను అభివృద్ధి చేసేందుకు ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు.

## అన్నను హత్య చేసిన తమ్ముడు

*శాలిగౌరారం ప్రభాతవార్త:*

నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం పెరక కొండారం గ్రామంలో అన్నను హత్య చేసిన తమ్ముడు. వివరాల్లోకి వెళితే చర్లపల్లి రాంబాబు, చర్లపల్లి నవీన్ ఇద్దరు అన్నదమ్ములు, వీరికి కొద్ది కాలం నుండి కుటుంబ తగాదాలు నడుస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాంబాబును అతని తమ్ముడు నవీన్ సోమవారం మధ్యాహ్నం కత్తితో నరికి హత్య చేశాడు. ఘుదటన స్థలానికి చేరుకున్న పోలీసులు విచారిస్తున్నారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉందన్నారు.

## తెలంగాణ సంస్కృతికి ప్రతీక జాతరలు

*వేములపల్లి ప్రభాతవార్త:*



తెలంగాణ సంస్కృతికి ప్రతి బింబం జాతరలు అని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు అన్నారు. వేములపల్లి మండలం గ్రామ శివారులో కొలువైన యాదవుల ఆరాధ్య దైవం శ్రీ గంగమ్మ తల్లి జాతర ఉత్స వాలు సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు గంగమ్మ జాతరకు హాజరై, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ వేములపల్లి, మాడ్గులపల్లి మండల అధ్యక్షులు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, పాలుట్ల బాబయ్య, వేములపల్లి గ్రామపంచాయతీ తాజా మాజీ సర్పంచ్ చిర్ర మల్లయ్య యాదవ్, గురువయ్య, నాగవెల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ విగ్రహం ధ్వంసం చేసిన నిందితులను అరెస్టు చేయాలి

*చంద్రుగొండ, ఫిబ్రవరి 26 - ప్రభాతవార్త:*



సిద్దిపేట మండలం బక్రీచెప్పాలా గ్రామంలో మహాత్మా గాంధీ విగ్రహాన్ని కొందరు దుండగులు ధ్వంసం చేయండి సరికాదని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ, పసుమర్తి శేషగిరిరావు, సంకా శంకర్, కొదుమూరి జనార్ధన్, దూపుకుంట్ల రామారావు, సంకా కృపాకర్‌లు అన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడిన దుండగులను గుర్తించి వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. జాతిపితగా గుర్తింపు పొందిన మహాత్మాగాంధీ శాంతి మార్గంలో ఈ దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చాని, వారిని ఆదర్శంగా తీసుకొని ఎన్నో దేశాలలో చాలా మంది నాయకులు వారి హక్కులను సాధించుకున్నారని ఆదేవిధంగా వారిని స్ఫూర్తిగా తీసుకొని తెలంగాణ సాధించుకోవడం జరిగిందన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా దుండగులను కఠినంగా శిక్షించాలని అన్నారు.

## నూతన పీఆర్‌సీ కమిటీ చైర్మన్‌ను కలిసిన రాములు నాయక్



*కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 26 - ప్రభాతవార్త:*

టీటీఎఫన రాష్ట్ర సహాధ్యక్షుడు బానోత్ రాములు నాయక్ హైదరాబాద్ బీఆర్ఎస్ భవన్‌లో తెలంగాణ రాష్ట్ర నూతన పీఆర్‌సీ కమిటీ చైర్మన్, రిటైర్డ్ ఐఏఎస్ ఫైనాన్స్ సెక్రటరీ శివశంకర్‌ను, పీఆర్‌సీ కమిటీ మెం బర్ రిటైర్డ్ ఐఏఎస్ రామయ్యలను వారి కార్యాలయాల్లో కలిశారు. షెడ్యూల్ ఏరియా ఉపాధ్యాయులకు, ఉద్యోగస్తులకు చెల్లిస్తున్నఎస్‌సీఏ, ఏహెచ్ ఆర్ఏ ప్రత్యేక అలవెన్స్ అంశాలపై వినతి పత్రం అందించారు.

## ప్రణాళికా బద్ధంగా చదివితే విజయం మీదే




*కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 26 - ప్రభాతవార్త:*

ప్రణాళికా బద్ధంగా చదివితే విజయం మీదేనని జిల్లా పదవీ విరమణ పొందిన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు వెస్లీ అన్నారు. మేదరబస్తీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షల సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాములు, భాస్కర్, నాగేశ్వరరావు, కుమార్, వెంకటేశ్వ్రరరావు, స్వామినాథన్, జైన్, వెంకటేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గాంధీజీ విగ్రహం ధ్వంసం చేయడం సరైందికాదు: పెండ్యాల విజయభాస్కర్

*జూలూరుపాడు, ఫిబ్రవరి 26 - ప్రభాతవార్త:*



గాంధీజి విగ్రహం ధ్వంసం చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని, నింధితులను వెంటనే అరెస్టు చేయాలని ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెండ్యాల విజయ భాస్కర్ అన్నారు. సిద్దిపేట మండలం బక్రీద్‌చెప్పాల గ్రామంలో జాతిపిత మహాత్మా గాంధీజీ విగ్రహాన్ని కొందరు దుండగులు ధ్వంసం చేయడం సరైంది కాదని అన్నారు. దేశనాయకుల విగ్రహాలను ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అన్నారు.




## రేపు ఖమ్మంలో జరిగే మాదిగల జోడో యాత్రను జయప్రదం చేయండి



*కొత్తగూడెం, ఫిబ్రవరి 26 - ప్రభాతవార్త:*

ఈ నెల 28వతేదీన ఖమ్మంలో జరిగే మాదిగల జోడో యాత్రను జయప్రదం చేయాలని మాదిగ జేఏసీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు జోగారావు పిలుపునిచ్చారు. స్థానిక మేదరబస్తీలో జరిగిన మాదిగ సంఘాల జేఏసీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాదిగ జేఏసీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు జోగారావు మాట్లాడుతూ... ఎస్సీల వర్గీకరణలో మాదిగల 12 శాతం రిజర్వేషన్ వాటా సాధనకై తెలంగాణ రాష్ట్ర సాధకులు, ఉస్మానియా విద్యార్థి ఉద్యమ జేఏసీ చైర్మన్ రాష్ట్ర తొలి ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్, మాదిగ జేఏసీ వ్యవస్థాపకుడు పిడమర్తి రవి నాయకత్వంలో ఎస్సీ వరీనగకరణ సాధనలో జనాభా దామాషా ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద కులమైన మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమం జరుగుతుందని అన్నారు. ఈ నెల 21వ తేదీ నుంచి మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ సాధన కోసం మాదిగల జోడో యాత్రను హైదరాబాద్, అమీర్‌పేట్, హరిజన బస్తీ నుంచి ప్రారంభించారని అన్నారు. ఈ నెల 28న ఖమ్మం చేరుకుంటుందని, మద్దతుగా జిల్లాలోని మాదిగ సంఘాల ప్రతినిధులు పార్టీలకు అతీతంగా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో భీమ్‌రాజ్, పోతురాజు నాగరాజు, వెంకట్, సెల్వరాజ్, సురేష్, నరేష్, కుమార్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాతాశిశు ఆస్పత్రిలో సిమెంట్ బల్లాలు ఏర్పాటు

*కొత్తగూడెం అర్బన్, ఫిబ్రవరి 26 - ప్రభాతవార్త:*



మాదాసు సాయిలు, సత్యమ్మల జ్ఞాపకార్ధం వారి ప్రథమ వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు రా వ ం వ ర ం లో ని మాతాశిశు ఆస్పత్రిలో సిమెంట్ బల్లాలు వితరణ చేశారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చే రోగి సహాయకులు, కుటుంబీకులు ఆ బల్లాలపై కాసేపు కూర్చొని సేద తీర్చుకుంటారని, చనిపోయిన తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్ధంగా బల్లాలు వేయించామని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి దేవాలయంలో ఘనంగా ఉత్తరానక్షత్రం పూజలు

*పాల్వంచ అర్బన్, ఫిబ్రవరి 26 - ప్రభాతవార్త:*



అయ్యప్ప స్వామి దేవాలయంగా కీర్తించబ డుతున్న అయ్యప్ప స్వామి దేవాల యంలో అయ్యప్ప స్వామి జ న్మ న క్ష త్ర ం ఉత్తరానక్షత్రం సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. దేవాలయం పూజారి బృందావనం నర్సింహమూర్తి ఆధ్వర్యంలో గణపతిహోమం, అభిషేకాలు, అలంకరణ, గోత్రనామార్చన లాంటిపూజలు జరిపారు. డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, దేవాలయం కమిటీ సభ్యులు కనగాల రాంబాబు, మల్లెల నాగేంద్రం, వజ్జల రాము పాల్గొన్నారు.

# సీపీఐ ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మ దగ్ధం



*జనగామ టౌన్, ఫిబ్రవరి26 (ప్రభాతవార్త) :* ఢిల్లీలో రైతులపై మోడీ ప్రభుత్వ ధమనకాండకు నిరసనగా జనగామలో మోడీ దిష్టిబొమ్మను సీపీఐ ఆధ్వర్యంలో దగ్ధం చేసినట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి సిహెచ్.రాజారెడ్డి తెలిపారు. సోమవారం జనగామ జిల్లాకేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు సీపీఐ కార్యకర్తలతో కలిసి రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కావాలని రైతులు చేస్తున్న ఆందోళనకారులపై బీజేపీ ప్రభుత్వం లాఠీఛార్జి చేయడమే కాకుండా కాల్పులు జరపడంతో ఒకరైతు మరణించాడని, దీనికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన పిలుపులో భాగంగా మోడి విధానాలను నిరసిస్తూ ఆయన దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం రాజారెడ్డి మాట్లాడుతూ రైతులపై ఏమాత్రం ప్రేమ ఉన్న వారు కోరిన న్యాయమైన గిట్టుబాటు ధరను ప్రభుత్వం చట్టబద్ధంగా నిర్ణయించి వారి ఉద్యమాన్ని ఆపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రైతు ఉద్యమాన్ని పరిష్కరించలేని పక్షంలో దేశంలోని రైతులందరు సంఘటితమై రైతు కార్మిక వర్గం సమైక్యంగా రాబోయే ఎన్నికల్లో బీజేపీ పార్టీని చిత్తుగా ఓడించడం ద్వారా రైతులకు మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ఆదిసాయన్న, జిల్లా నాయకులు మంగళంపల్లి జనార్దన్, చొప్పరి సోమయ్య, జువారి రమేష్, కావట్ యాదగిరి, రావుల సదానందం, పాతూరు ప్రశాంత్, మల్లేశం, కుమారస్వామి, తోటరమేష్, గూడెల్లి రాజు, చామకూర యాకూబ్, శ్రీశైలం, నగేష్, సఖి, సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వేగేట్ అండర్‌పాస్ నిర్మాణానికి శంకుస్థాపన



*రఘునాథపల్లి, ఫిబ్రవరి26 (ప్రభాతవార్త) :* రఘునాథపల్లి మండలం కుర్చపల్లి గ్రామం వెళ్లే దారిలో 471 నంబర్‌గల రైల్వే గేట్ వద్ద ప్రయాణికుల ప్రజల సౌకర్యార్థం అండర్‌పాస్ నిర్మాణానికి దేశ ప్రధాని మోడీ సోమవారం వర్చువల్‌గా ప్రారంభించారు. ఈసందర్భంగా రైల్వే అధికారులు మాట్లాడుతూ రైల్వే దేశం మొత్తంలో అతిపెద్ద ట్రాన్స్ పోర్ట్ నెట్‌వర్క్ అన్నారు. తక్కువ ధరతో ఎక్కువదూరం ప్రయాణం చేయవచ్చని, అలాగే సరుకు రవాణాకు అనువైన వ్యవస్థ అని వివరించారు. ప్రధాని నరేంద్రమోడీ ఢిల్లీనుంచి దేశ వ్యాప్తంగా 554 రైల్వేస్టేషన్ల పునరాభివృద్ధికి శంకుస్థాపన, 1500అండర్‌పాస్‌లను వర్చువల్ ప్రారంభించడం చాలా సంతోషం అన్నారు. ఈకార్యక్రమంలో ఎం.రామకృష్ణరాజు, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరింగ్ నార్త్ వెన్ యు కోఆర్డినేటర్ గట్టు కుమారస్వామి, సీనియర్ సెక్షన్ ఇంజనీర్ సత్యరావు, సీనియర్ సెక్షన్ ఇంజనీర్ గణేష్‌కుమార్, వెల్ఫేర్ ఇన్స్‌పెక్టర్ సౌత్‌సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ ప్రతినిధులు భూక్య తిరుపతిరావు, బొల్లపల్లి శ్రీనివాస్, బత్తుల కిరణ్‌కుమార్, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కలప రవాణా పట్టివేత



*తరిగొప్పుల, ఫిబ్రవరి26 (ప్రభాతవార్త) :* మండలకేంద్రంలోని ఎన్యానాయక్ తండా చౌరస్తా వద్ద పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఒక ట్రాక్టర్ నర్మెట నుంచి బొత్తలపర్రెకు ఆదివారం అక్రమ కలప రవాణా చేస్తుండగా పట్టుబడినట్లు ఎస్ఐ అయ్యల శ్వేత తెలిపారు. అనుమానాస్పదంగా ఉన్న ట్రాక్టర్‌ను ఆపి తనిఖీ చేయగా అందులో వేప కలప పట్టుబడిందని, ఆగపేట గ్రామానికి చెందిన డ్రైవర్ నక్క శ్రీకాంత్‌ను విచారించగా అతని వద్ద ఎలంటి కలప రవాణా అనుమతి పత్రాలు లేనందున ట్రాక్టర్‌ను దాదాపు నాలుగు టన్నుల వేప కర్రను సోమవారం ఫారెస్ట్ బీట్ ఆఫీసర్‌కు అప్పగించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

## కవి, కళాకారుడు భుజేందర్‌కు సన్మానం



*జనగామ టౌన్, ఫిబ్రవరి26 (ప్రభాతవార్త) :* బొమ్మెర గ్రామానికి చెందిన మాన్యపు భుజేందర్‌ను ఘనంగా సన్మానించారు. జనగామ జిల్లా కవులు కళాకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సోమవారం యువ కవి చిలుమోజు సాయికిరణ్ రచించిన కవన తీగ పుస్తకావిష్కరణ జనగామలోని విజయ ఫంక్షన్‌హాల్‌లో జరిగింది. సభలో శ్రీపోతన సాహిత్య కళావేదిక వ్యవస్థాపక అధ్యక్షులు మాన్యపు భుజేందర్‌కు ఐక్యవేదిక నిర్వాహకులు ఘనంగా సన్మానం చేశారు. ఈకార్యక్రమంలో కవులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ విజయసంకల్పయాత్రను జయప్రదం చేయండి

*పాలకుర్తి, ఫిబ్రవరి26 (ప్రభాతవార్త) :*



బీజేపీ విజయసంకల్పయాత్రను జయప్రదం చేయాలని బీజేపీ వరంగల్ పార్లమెంట్ ప్రభారి వి.మురళీధర్‌గౌడ్ తెలిపారు. పాలకుర్తి బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ పూసల శ్రీమాన్ సభాధ్యక్షతన స్థానిక పార్టీ కార్యాలయంలో బీజేపీ విజయ సంకల్ప యాత్ర సన్నాహక సమావేశం సోమవారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో బీజేపీ వరంగల్ పార్లమెంట్ ప్రభారి వి.మురళీధర్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ బీజేపీ చేపట్టిన విజయసంకల్ప యాత్ర మార్చి 1న నియోజకవర్గంలో పర్యటిస్తున్న సందర్భంగా బీజేపీ శ్రేణులు పెద్దఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. కేంద్రంలో నరేంద్రమోడీ మూడవసారి ప్రధాని కావడం ఖాయమని తెలిపారు. ప్రపంచం నలుమూలల భరత్ గొప్ప తనాన్ని, కీర్తిప్రతిష్ఠలు ఎలుగెత్తిచాటిన మహోన్నత వ్యక్తి నరేంద్రమోడీ నాయకత్వంపట్ల ప్రజలంతా నమ్మకంతో ఉన్నారని అన్నారు. సమావేశంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ విజయరామా రావు, జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగ రాంమోహన్‌రెడ్డి, రిటైర్డ్ డీజీపీ క్రిష్ణప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శులు కర్ర శ్రీనివాస్‌రెడ్డి, నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ సుంకరనేని కోటేశ్వర్, జిల్లా నాయకులు శంకర్, రంగు రాములు, ఝాన్సీ, సోమన్న, వివిధ మండలాల అధ్యక్షులు, పల్లెకుమార్, దుంపలసంపత్, సురేష్, రవి, ఉపేందర్, సుధాకర్, సత్తన్న, సృజన్, నవీన్‌రెడ్డి, నరేంద్ర, కనకయ్య, సోమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కడియం

*చిల్పూర్, ఫిబ్రవరి26 (ప్రభాతవార్త) :*



చిల్పూర్ మండలంలో నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సోమవారం కృష్ణాజిగూడెంలో బుస్స వెంకటయ్య, పల్లగుట్టలో గుండెల్లి వెంకటయ్య మృతిచెందగా ఇరువురి భౌతికకాయాలను సందర్శించారు. ఈ సందర్భంగా పూలమాలవేసి నివాళులర్పించి అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. పొట్లపల్లి శ్రీధర్‌రావు, మామిడాల లింగారెడ్డి, జంగం యాదగిరి, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్షా సామాగ్రి అందచేత

*పాలకుర్తి, ఫిబ్రవరి26 (ప్రభాతవార్త) :*



పాలకుర్తి మండలకేంద్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు సేవాలాల్ విద్యార్థిసేన తరఫున పరీక్షా సామాగ్రిని అందచేశారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు శోభ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధరావత్ శంకర్‌నాయక్, సేవాలాల్ విద్యార్థి సేన జిల్లా కార్యదర్శి లావుడియా అనిల్‌చౌహాన్ పాల్గొని మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహరాజ్ 285వ జయంతోత్సవాల సందర్భంగా సోమవారం పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని అందచేసినట్లు తెలిపారు. అనంతరం సేవాలాల్ మహారాజ్ గురించి వివరించారు. సేవాలాల్ విద్యార్థి సేన జిల్లా ఇన్‌ఛార్జి ధరావత్ ప్రకాష్‌నాయక్, సహాయ కార్యదర్శి గుగులోతు శ్రీనివాస్‌నాయక్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్జెఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుట్టుమిషన్ల పంపిణీ

*తరిగొప్పుల, ఫిబ్రవరి26 (ప్రభాతవార్త) :* తరిగొప్పుల మండలకేంద్రంలోని స్థానిక అనాథ వృద్ధాశ్రమంలో ఆర్‌జెఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం పేద మహిళలకు కుట్టుమిషన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కెఎం.జాన్ జయమణి హాజరయ్యారు. ఈసందర్భంగా కెఎం.జాన్ మాట్లాడుతూ తరిగొప్పుల వెల్ఫేర్ సొసైటీ ద్వారా గ్రామాలలోని పేద మహిళలకు మూడునెలల పాటు కుట్టుమిషన్ శిక్షణ ఇచ్చిన తరువాత ఆర్జెఎస్ ఫౌండేషన్ ద్వారా ఎలాన్ మేరీ ముద్దమల్లె సహకారంతో ఆర్జెఎస్ ఫౌండేషన్ ద్వారా కుట్టు మిషన్లు పంపిణీ చేయడం జరుగుతుందని, ఒక్కో గ్రూపులో 22మంది సభ్యులుగా జమచేసి వీరందరికి కూడా మిషన్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాప్టిస్ట్ చర్చ్ పాస్టర్ ఎ.పీటర్, చర్చి అధ్యక్షుడు ఖాతా దేవదానం, దామెర జీవరత్నం తదితరులు పాల్గొన్నారు.



# మార్చి ఒకటో తేదీ వరకు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు

**- పోస్టర్‌ను విడుదల చేసిన కలెక్టర్**

కొత్తగూడెం, ఫిబ్రవరి 26 - ప్రభాతవార్త: ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు ఈ నెల 26 నుంచి మార్చి 1వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. ఈ సందర్భంగా రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో విడుదల చేసిన పోస్టర్లను ఆమె ఆవిష్కరించారు. మంగళశారం లీడ్‌బ్యాంకు ఆధ్వర్యంలో జరగనున్న 2కే వాకథాన్‌లో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. పాల్వంచలోని ప్రభుత్వ రెసిడెన్షియల్ ఉన్నత పాఠశాల నుంచి ఉదయం 7 గంటలకు ప్రారంభం అవుతుందని అన్నారు. ఈనెల 29వ తేదీన లక్ష్మీదేవిపల్లిలోని రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు ఉంటుందని విద్యార్థులకు చిన్న వయస్సు నుంచే ఆర్థిక క్రమశిక్షణ నేర్పించే దిశగా రిజర్వు బ్యాంకాఫ్ ఇండియా కృషి చేస్తోందని అన్నారు. కార్యక్రమంలో డీఆర్వో రవీంద్రనాథ్, డీఆర్‌డీఏ పీడీ విద్యాచందన్, ఎల్‌డీఎం రామిరెడ్డిలు పాల్గొన్నారు.






## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల**

కొత్తగూడెం, ఫిబ్రవరి 26 - ప్రభాతవార్త: ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ప్రతీ దరఖాస్తును అధికారులు పరిష్కారం జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. ఐడీవోసీలో జరుగుతున్న ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఆమె దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం వాటిని ఆయా శాఖల అధికారులకు పరిష్కారం నిమిత్తం ఎండార్స్ చేశారు. ప్రతీ ధరఖాస్తును పరిష్కరించాలని, ఎవరైనా అలసత్వం వహిస్తే ఊరుకునేది లేదన్నారు. పెండింగ్ లేకుండా చూడాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో రవీంద్రనాథ్, డీఆర్‌డీఏ పీడీ విద్యాచందన, జిల్లా అధికారులు పాల్గొన్నారు.





## విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలి

**- రాష్ట్రస్థాయి బాలోత్సవ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని**

కొత్తగూడెం, ఫిబ్రవరి 26 - ప్రభాతవార్త: విద్యతో పాటు ఉన్నత వ్యక్తిత్వ వికాసం పెంపొందించేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని కొత్తగూడెం నియోజకవర్గం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం సింగరేణి సీఈఆర్ క్లబ్‌లో మూడు రోజులపాటు జరగనున్న తెలంగాణ రాష్ట్రస్థాయి బాలోత్సవ్‌ను సోమవారం ఆయన జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. విద్యార్థులు చదువుతో పాటు ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, దయానంద్, నిర్వాహకులు మద్దెల శివకుమార్ పాల్గొన్నారు.

## మైక్ సౌండ్‌తో విద్యార్థులకు ఇబ్బంది కలిగించవద్దు

**-మణుగూరు తహసీల్దార్ వి.రాఘవరెడ్డి**

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 26 : మణుగూరు మండలంలో 10వ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ పరీక్షల కోసం విద్యార్థులు తెల్లవారు జామునలేచి చదువు తున్నారని అన్ని మతాల ప్రార్థన మందిరాల్లో ఉదయం 3 గంటల నుండి 8 గంటల వరకు మైక్ సౌండ్‌లతో విద్యార్థులకు ఇబ్బందులు కలిగించవద్దని మణుగూరు తహసీల్దార్ రాఘవరెడ్డి అన్నారు. ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడారు. ఎవరైనా సరై ఈ అంశంపై విరుద్ధంగా ప్రవర్తిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.



# దూసుకుపోతున్న తొలి అడుగు ఫౌండేషన్




**- తొలి అడుగు ఆధ్వర్యంలో సైన్స్ ఫెయిర్ పోటీలు**
**- హాజరుకానున్న ఎమ్మెల్యే జారె, కలెక్టర్ ప్రియాంక ఆల**
**- విజయవంతం చేయాలని వెల్లడించిన డీఈవో**

చండ్రుగొండ, ఫిబ్రవరి 26 - ప్రభాతవార్త: జిల్లాలోని తొలి అడుగు ఫౌండేషన్ దూసుకుపోతుందని, ప్రతీ సంవత్సరం నిర్వహిస్తున్న సైన్స్ ఫెయిర్ పోటీలు నిర్వహించి ప్రతిభను కనపర్చిన విద్యార్థులను ప్రోత్సహిస్తూ నగదు బహుమతులతో పాటు షీల్డ్ బహుమతులు అందజేస్తూ మండల స్థాయి నుంచి ప్రస్తుతం జిల్లా స్థాయిలో నిర్వహించేందుకు తొలి అడుగు మరో అడుగు ముందుకేసింది. ఈ నెల 28వ తేదీన నిర్వహించబోతున్న సైన్స్ ఫెయిర్ కార్యక్రమానికి ఎమ్మెల్యే జారె ఆదినారాయణతో పాటు కలెక్టర్ ప్రియాంక ఆల సమక్షంలో జరిగే సైన్స్ ఫెయిర్‌కు జిల్లాలోని అన్నపురెడ్డిపల్లి మండలం ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాటశాల వేదిక అయింది. డీఈవో వెంకటేశ్వరచారి, తొలి అడుగు ఫౌండేషన్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి... అన్నపురెడ్డిపల్లి మండలం ఎర్రగుంట జెడ్పీ ఎస్ఎస్ పాఠశాల పూర్వ విద్యార్థులు 1996-2001లో చదువుకున్న పూర్వ విద్యార్థుల బ్యాచ్ అదే పాఠశాలలో చదువుకుంటున్న పూర్ అండ్ మెరిట్ విద్యార్థుల కోసం తొలి అడుగు అని ఫౌండేషన్ 2018న స్థాపించగా ఆ పాఠశాలలోనే చదువు కుంటున్న విద్యార్థులలో నుంచి ప్రతీ క్లాస్‌కు పూర్ విద్యార్థులతో పాటు మెరిట్ విద్యార్థులకు చదువుకునేందుకు కావాల్సిన నోట్ బుక్స్, పెన్నులు, ప్యాడ్‌లు అందిస్తూ అదే విధంగా ఆరోగ్యపరంగా కూడా వారికి కావాల్సిన తోడ్పాటును అందిస్తున్నారు. మండల స్థాయిలో సైన్స్ ఫెయిర్ నిర్వహించి విద్యార్థులలో నుంచి నైపుణ్యతను వెలికితీస్తూ క్రమంగా మండల స్థాయి నిర్వహిస్తూ తొలి అడుగు మరో ముందడుగు వేసి జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ నిర్వహించేందుకు నియోజకవర్గ ఎమ్మెల్యేతో పాటు జిల్లా కలెక్టరన, జిల్లా అధికారులు ప్రజాప్రతినిధుల సమక్షంలో బుధవారం జరగనుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్‌వో చలపతిరాజు, మండల విద్యాశాఖాధికారి సత్యనారాయణ, అన్నపురెడ్డిపల్లి, యర్రగుంట హెచ్‌ఎం ఆనంద్‌కుమార్, పలు పాఠశాలల హెచ్‌ఎంలు పాల్గొన్నారు.



# విజయసంకల్ప యాత్రకు భారీ స్పందన

**- బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి**




కొత్తగూడెం, ఫిబ్రవరి 26 - ప్రభాతవార్త: కేంద్రంలో మూడోసారి మోదీ సర్కారే వస్తుందని బీజేపీ ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. బీజేపీ చేపట్టిన విజయసంకల్ప యాత్రలో పాల్గొనేందుకు కొత్తగూడెం వచ్చిన ఆయన జిల్లా పార్టీ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో మహిళలకు ఉచిత బస్సు సర్వీస్ తప్ప చేసిందేమీ లేదని, అసెంబ్లీ సాక్షిగా ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కను నిరుద్యోగ భృతి 4 వేలు గురించి నిలదీస్తే ఆ హామీ ఇవ్వలేదని అబద్దాలు ఆడారని అన్నారు. వంద రోజుల్లో హామీలన్నీ అమలు చేస్తామని మాయమాటలతో ప్రజలను నమ్మించి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ది పొందేందుకు మరోసారి మాయమాటలకు తెరలేపిందని దుయ్యబట్టారు. ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇండ్లు ఇస్తామని చెప్పిన హామీ ఏమైందని ప్రశ్నించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు రంగాకిరణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, యాత్ర ప్రముఖ చాడ శ్రీనివాసరెడ్డి, ప్రభారి శ్రీకాంత్, బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రాజమౌళి, ఈవీ రమేష్, మేఘనాథ్, నరేంద్రబాబు, చింతలచెర్వు శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

# క్రమ శిక్షణతో కూడిన విద్యాబోధన అవసరం

**మానసిక వైద్యనిపుణులు డా॥ సతీష్‌బాబు**

**రెజొనెన్స్ ఇన్ఫో పాఠశాలలో ఘనంగా విద్యార్థుల వీడ్కోలు సభ**



ఖమ్మం విద్యావిభాగం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త ః

వీడియోస్ కాలనీ రెజొనెన్స్ ఇన్ఫో పాఠశాల 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుక అట్టహాసంగా సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎప్పుడూ పుస్తకాలతో కుస్తీ పట్టే చిన్నారులు ఉత్సాహంతో కేరింతలు కొట్టారు. వేదిక చప్పట్లతోమారుమోగ్రింది. ఈ సందర్భంగా ముఖ్య అతిదులుగా ప్రఖ్యాతి చెందిన మానసిక వైద్యనిపుణులు డా॥ సతీష్‌బాబు, రెజొనెన్స్ డైరెక్టర్ ఆర్వీ నాగేంద్రకుమార్, కె శ్రీధర్‌రావు, నీలిమలు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం డా॥ సతీష్‌బాబు మాట్లాడుతూ... జీవితంలో ఉన్నత శిఖరాలు ఎదగటానికి బాలబాలికలు విద్యార్థి దశ నుండి మంచి క్రమశిక్షణ తోడ్పడుతుందని, అటువంటి క్రమశిక్షణతో కూడిన విద్యాబోధన మన రెజొనెన్స్ ఇన్ఫో పాఠశాలలో మాత్రమే జరుగుతుందని అన్నారు. చదువుతో పాటు గుణం కూడా ముఖ్యమని మనస్సు వెళ్ళిన ప్రతి చోటుకు శరీరం కూడా వెళ్ళాలనిపిస్తుంది. కాబట్టి మనస్సుని మంచి పనుల మీద విద్యార్థులు పెట్టాలని, ఖర్చు పెట్టే ప్రతి రూపాయి ఎక్కడి నుండి వచ్చాయనేది గ్రహించాలన్నారు. ఈ సందర్భంగా ఆర్వీనాగేంద్రకుమార్ మాట్లాడుతూ... ప్రతి విద్యార్థి పట్టుదలతో అనుకున్న లక్ష్యాన్ని చేరే వరకు విశ్రమించరాదన్నారు. విలువతో కూడిన విద్యను అందిస్తూ, విద్యార్థులను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తూ సామాజిక అవగాహన పెంచే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామని ఆయన తెలిపారు. అనంతరం కె శ్రీధర్‌రావు మాట్లాడుతూ... విద్యార్థులకు మొదటి గురువులు తల్లిదండ్రులైతే, వారి తర్వాత అధ్యాపకులదే ప్రముఖ స్థానమని, కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా ఆటపాటలతో పాటు అన్ని రంగాలలో విద్యార్థులు ముందుండే విధంగా తమ విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నీలిమ, పాఠశాల ప్రిన్సిపల్ గోపాలకృష్ణ, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.







## ఎర్రజెండా మార్గంతోనే ప్రజా సమస్యలు పరిష్కారం

**-కామ్రేడ్ కృష్ణకుమారి సంస్మరణ సభలో ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మీ**

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 26 ః

ఎర్రజెండా మార్గంతోనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు, ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మీ అన్నారు. ఆమె సోమవారం మణుగూరు మండలం పగిడేరు గ్రామంలో కామ్రేడ్ కృష్ణకుమారి సంస్మరణ సభలో పాల్గొని మాట్లాడారు. కమ్యూనిజంపై అచెంచలమైన విశ్వాసం కలిగి ప్రజా సమస్యల పరిష్కారం కోసం అంకితమై పని చేసిన మహిళ కామ్రేడ్ కృష్ణకుమారి అని అన్నారు. ప్రజాసమస్యలను పరిష్కరించడం కోసం ఈ ప్రాంతంలో పోరాటం చేసిందన్నారు. సర్పంచ్‌గా రెండు సార్లు, ఎంపీటీసీగా పని చేశారన్నారు. ఆమె లేని లోటు పార్టీకి తీవ్ర నష్టం అన్నారు. రానున్న ఎన్నికల్లో బీజేపీని ఓడించడమే ఎర్ర జెండా లక్ష్యం అని అన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న బీజేపీని ఓడించడమే కృష్ణకుమారికి అర్పించే నిజమైన నివాళి అన్నారు. ఈ సమావేశంలో సీపీఎం, సీఐటీయూ, ఐద్వా రాష్ట్ర, జిల్లా నాయకులు మాజీ ఎంపీ మిడియం బాబురావు, అన్నవరపు కనకయ్య, మధు, బుగ్గవీటి సరళ, జ్యోతి, గద్దల శ్రీనివాసరావు, నిమ్మల వెంకన్న, బి.వెంకటేశ్వర్లు, కే.కాంతారావు, కొడిశాల రాములు, నెల్లూరి నాగేశ్వరరావు, దామళ్ల వెంకన్న, సత్రపల్లి సాంబశివరావు, నర్సింహారావు, టీవీఎంవీ ప్రసాద్, బాల నర్సయ్య, పాపారావు, బాబురావు, రాజా, సంధ్యారాణి, ఇతర పార్టీల నాయకులు కాటిబోయిన నాగేశ్వరరావు, గుడిపూడి కోటేశ్వరరరావు, గువ్వా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## కమనీయం .. రమణీయం .. రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండుగగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోక్త్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.



## మురుగు కాలువ పనులను పరిశీలించిన కార్పొరేటర్ కర్నాటి కృష్ణ



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

సోమవారం 41వ డివిజన్ నందు సీక్వెల్ ఏరియా మేజర్ డ్రైన్‌లో అండర్ గ్రౌండ్ పైప్ లైన్ వర్క్ జరుగుతున్న సందర్భంగా అక్కడ ఉన్నా మురుగు నీరు వయ తుమ్మల గడ్డ బజార్ నుండి చెరువు బజార్ లకారం ట్యాంక్ బండ్ అలుగుల వద్ద ప్రజల నివాసాల వద్ద పెద్ద ఎత్తున ఆగిపోయి అక్కడి ప్రజలను మురుగు వాసన, దోమల ఇబ్బందిని గమనించిన డివిజన్ కార్పొరేటర్ కర్నాటి కృష్ణ, స్వయంగా పరిశీలించి, ఏఈని, వారి సిబ్బందిని పిలిపించి ఇక్కడి మురుగును వెంటనే క్రిందికి పంపి ఈ సమస్య తక్షణం క్లియర్ చేయాలని ఆదేశించారు.

రేపటి నుండి ఈ పనులు మొదలు పెట్టి మరుగు నీటిని క్లియర్ చేస్తామని ఏఈ వర్క్ సిబ్బంది తెలిపారు. ఈ సందర్భంగా డివిజన్ వాసులు కార్పొరేటర్ కృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు.



## ఏలూరి శ్రీనివాసరావుకు ఘనసన్మానం

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో ఏలూరి శ్రీనివాసరావు టీజీఓస్ రాష్ట్ర నాయకుడు అయిన సందర్భంగా టీజీఓస్ సంఘ భవనంలో ఘనంగా సన్మానించారు. ప్రభుత్వ డ్రైవర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండి. అబ్దుల్ హాకీమ్, ఏలూరి శ్రీనివాసరావు గురించి కాసేపు ప్రసంగించారు. ఆయన జిల్లా నుండి రాష్ట్ర అధ్యక్షులు అవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి టి.వంతులు, మాజీ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.హరినాథ్‌రెడ్డి, రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు ఎస్‌కే.ఖాజామియా, ముఖ్య సలహాదారులు ఎం.బాబురావు, జి.విద్యా సాగర్, ఉపాధ్యక్షులు ఎస్‌కే.నయీం, అసోసియేట్ అధ్యక్షుడు కె.సుశ్వేశ్వరరావు, ఎస్డి యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

## మూడవ విప్లవ పార్టీల ఐక్యత బహిరంగ సభకు కార్మిక వర్గం కదిలిరావాలి

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:




మూడవ విప్లవ పార్టీల ఐక్యత బహిరంగ సభకు కార్మిక వర్గం కదిలిరావాలని ఐఎఫ్‌టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామయ్య పిలుపునిచ్చారు. సోమవారం రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ జెట్టి గురవయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రామయ్య మాట్లాడుతూ.. మతోన్మాదానికి పాసిజానికి నిరంకుశత్వంనికి వ్యతిరేకంగా పోరాడాలని, కార్మికుల, వ్యవసాయ కార్మికుల, రైతుల ప్రజల సమస్యలపై నిత్యం పోరాటాలు నిర్వహించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు నగర అధ్యక్షులు కంకణాల శ్రీనివాస్, నగర్ కార్యదర్శి కొయ్యల శ్రీనివాస్, ఐఎప్టఇ నగర్ నాయకులు దున్న గురవయ్య, కిన్నెర నారాయణ, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.




# ఎస్పీపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**-మణుగూరు జూనియర్ అటవీ శాఖ అధికారుల సంఘం నాయకులు**

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 26 :*



మహాజాతర మేడారంలో ఫారెస్టు బీట్ ఆఫీసర్ శ్రీనివాస్‌పై ఆదిలాబాద్ ఎస్పీ గౌస్ అలం దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఎస్పీపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మణుగూరు జూనియర్ అటవీ శాఖ అధికారుల సంఘం అధ్యక్షులు వి.గోవింద్ అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ఫారెస్టు డివిజన్ కార్యాలయం వద్ద జూనియర్ అటవీ శాఖ అధికారుల సంఘం నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. మహాజాతర మేడారం సమ్మక్క సారలమ్మను దర్శించుకుని విధులకు హాజరుకావడానికి పోలీసుల అనుమతి తీసుకుని వెళ్తున్న క్రమంలో బీట్ ఆఫీసర్ శ్రీనివాస్‌పై ఎస్పీ దాడి చేశారని అన్నారు. బీట్ ఆఫీసర్‌పై జరిగిన దాడిని తమ సంఘం తరుపున తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ విషయమై రాష్ట్ర ఉన్నతాధికారులతోపాటు రాష్ట్ర మంత్రికి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. అనవరసంగా జాతరలో బీట్ ఆఫీసర్‌పై దాడికి పాల్పడిన ఆదిలాబాద్ ఎస్పీపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు పి.ఎర్రయ్య, ప్రధాన కార్యదర్శి టి.శ్యాం, సీహెచ్.అరుణ, జి.బాబురావు, భీంచందర్‌లు పాల్గొన్నారు.

## కుంజా కృష్ణకుమారికి ఘన నివాళి

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 26 :*



మణుగూరు మండలం పగిడేరు గ్రామం సీపీఎం నాయకురాలు, ఎంపీటీసీ సభ్యురాలు కుంజా కృష్ణకుమారి సంస్మరణ సభను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మహిళ సమాఖ్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారితోపాటు, మణుగూరు మండల, పట్టణ సీపీఐ నాయకులు పాల్గొని స్తూపం వద్ద నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో దుర్గ్యాల సుధాకర్, ఎస్కే సర్వర్, కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తవ్యక్తులు వస్తే సమాచారం ఇవ్వాలి

**-మణుగూరు సీఐ ఎస్ సతీష్‌కుమార్**

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 26 :*



కొత్త వ్యక్తులు ఎవరైన గ్రామాల్లోకి వస్తే సమాచారం ఇవ్వాలని మణుగూరు సీఐ ఎస్.సతీష్‌కుమార్ అన్నారు. ఆయన సోమవారం మణుగూరు మండలంలోని వలస ఆదివాసీ గిరిజన గ్రామాలు రేగులగండి, సర్వాయిగుంపులో పర్యటించారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడుతూ ఎవరైన కొత్త వ్యక్తులు గ్రామాల్లోకి వస్తే వెంటనే వారి సమాచారం అందించాలని అన్నారు. ఎలాంటి ఇబ్బంది తలెత్తినా సమస్య పరిష్కరించేందుకు మేము ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే రేగాకు అస్వస్థత

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 26 :*



పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సోమవారం అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయనను వెంటనే మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తీసుకురాగా డాక్టర్లు వైద్యపరీక్షలు నిర్వహించారు. అనంతరం వైద్యచికిత్స నిర్వహించి ఆరోగ్యం నిలకడగా ఉండటంతో ఇంటికి పంపారు. జ్వరం, వంటి నొప్పులతో స్వల్ప అస్వస్థతకు గురి కావడంతో ఆయన ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి వచ్చి చికిత్స అనంతరం ఇంటికి వెళ్లినట్లు పార్టీ నాయకులు తెలిపారు.

## కరకగూడెం పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన డిఎస్పి

*కరకగూడెం,ప్రభాతవార్త:*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు డిఎస్పి రవీందర్‌రెడ్డి కరకగూడెం పోలీస్‌స్టేషన్‌ను సోమవారం ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా స్టేషన్‌లోని పలు దస్త్రాలను పరిశీలించారు.దస్త్రాలలో సమాచారం ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని స్థానిక ఎస్సై ఏ రాజేందర్‌కు సూచించారు.మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన నిఘా కెమేరాల నిర్వహణ పనితీరును పరిశీలించారు.మారుమూల మండలం కావడంతో అప్రమత్తంగా ఉండాలన్నారు.

## పదవతరగతి విద్యార్థులకు ప్యాడ్లు పెన్నులు జామెట్రీ బాక్సులు వితరణ

*అశ్వాపురం,ఫిబ్రవరి26,ప్రభాతవార్త.*

మల్లెలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు మరియు ఇంగ్లీషు మాధ్యమాలలో పదవతరగతి చదువుతున్న 46మంది విద్యార్థులకు సోమవారం మల్లెలమడుగుకు చెందిన అంతర్జాతీయ సాంస్కృతిక అకాడమీవారి చేత గౌరవ డాక్టరేట్ పొందిన తాళ్ళూరి దేవమణి ప్యాడ్లు పెన్నులు జామెట్రీ బాక్సులు అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను చదువుకోలేక పోయినా తనకున్న పాటలు పాడే నైపుణ్యంతో అంబేద్కర్ భావజాలన్ని అందిపుచ్చుకొని కళామతల్లి ఫౌండేషన్ ఏర్పాటుచేసి సమాజానిక పలు సేవా కార్యక్రమాలు అందిస్తున్నాని అందులో భాగంగానే స్వంత గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుకునే విద్యార్థులకు తనకు చేతనైన సాయం అందజేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా దేవమణిని ఎస్ఎంసి కో ఆప్షన్ సభ్యులు కమటం వెంకన్న ప్రధానోపాధ్యాయులు కొండవీటి గోపీవరప్రసాద్ సిబ్బంది ప్రేమసాగర్ ఆవుల విజయభాస్కర్ వీరయ్య శ్రీనివాసరావు మురళి శ్రీనివాసరెడ్డి వెంకటరెడ్డి ప్రేమకుమారి వేదకుమారి మంజులదేవి జయప్రద విజయలక్ష్మి అనురాధ చిటిట్టబాబు శాలువాతో ఘనంగా సన్మానించారు.విద్యార్థులు దేవమణికి కృతజ్ఞతలు తెలిపారు.



## వైస్ ఎంపీపీపై నెగ్గిన అవిశ్వాసం

*అశ్వాపురం,ఫిబ్రవరి26,ప్రభాతవార్త.*



అశ్వాపురం వైస్ఎంపీపీ కంచుగట్ల వీరభద్రంపై సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో భద్రాచలం ఇంచార్జ్ ఆర్డీఓ సుమ సమక్షంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. మండలంలో మొత్తం 12మంది ఎంపీటీసీలు వుండగా ప్రత్యేక సమావేశానికి 8మంది హాజరై వైస్ ఎంపీపీకి వ్యతిరేకంగా చేతులెత్తారు.తుమ్మలచెరువు ఎంపీటీసీ తాటి పూజిత అవిశ్వాస తీర్మానం అనంతరం ప్రత్యేక సమావేశానికి హాజరైంది.ఈ సమావేశంలో తహశీల్దార్ బి స్వర్ణ ఎంపీడీఓ వరప్రసాద్ పాల్గొన్నారు.

## రామాలయం నిర్మాణానికి రూ.1,01,116అందజేసిన కళ్ళెం

*అశ్వాపురం,ఫిబ్రవరి26,ప్రభాతవార్త.*

మండల పరిధిలోని మొండికుంటలో నిర్మిస్తున్న శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ నిర్మాణానికి సోమవారం మొండి కుంటలోని కెవిఆర్ ఫంక్షన్‌హాల్ యజమాని కళ్ళెం వీరారెడ్డి తనయుడు 1,01,116రూపాయల చెక్కును ఆలయ నిర్మాణకమిటీ సభ్యులకు తన తండ్రి చేతులమీదుగా అందజేశాడు.ఈ సందర్భంగా దాతలకు ఆలయ నిర్మాణకమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణకమిటీ సభ్యులు మాజీ తాజా సర్పంచ్ ఉపసర్పంచ్‌లు మర్రి మల్లారెడ్డి మేడవరపు సుధీర్ ఎడ్ల ప్రతాపరెడ్డి కాసరబాద శ్రీను తోట రాములు పాటి మన్మథరెడ్డి రామగిరి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లెలమడుగు జెడ్‌పీహెచ్ఎస్‌లో ఘనంగా ఫేర్‌వెల్ డే వేడుకలు

*అశ్వాపురం,ఫిబ్రవరి26,ప్రభాతవార్త.*

మండలపరిధిలోని మల్లెలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఫేర్‌వెల్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.పాఠశాలలో 9వ తరగతి చదివే విద్యార్థులు 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటుచేశారు.ఈ సందర్భంగా విద్యార్థులు తమ జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ భావోద్వేగానికి గురైనారు.ప్రధానోపాధ్యాయుడు కొండవీటి గోపీ వరప్రసాద్ పదవతరగతి విద్యార్థులకు పరీక్షలలో అనుసరించాల్సిన మెళకువలను వివరించారు.ఎస్ఎంసి కో ఆప్షన్‌సభ్యులు కమటం వెంకన్న మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదివి పాఠశాలకు తల్లిదండ్రులకు గ్రామానికి మంచిపేరు తీసుకురావాలని అన్నారు.అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు నృత్యాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది ప్రేమసాగర్ ఆవుల విజయభాస్కర్ వీరయ్య శ్రీనివాసరావు మురళి శ్రీనివాసరెడ్డి వెంకటరెడ్డి ప్రేమకుమారి జయప్రద విజయలక్ష్మి మంజులాదేవి వేదకుమారి అనురాధ చిట్టిబాబు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# హవ్వా..ఇదేమీ చోద్యం సారూ!

**-నెలలు గడుస్తున్నా పట్టించుకునేవారే లేరు**
**-మిషన్ భగీరథకై తవ్విన పైప్‌లైన్ల పరిస్థితి**
**-ప్రధాన రహదారి..బస్తీలలో దారులన్నీ గుంతలమయమే**





ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: మిషన్ భగీరథ పైప్‌లైనలకై ప్రధాన రహదారి పక్కనే తవ్విన గుంతలకు సంబందించి పూర్తి స్థాయి మరమ్మత్తులను మరిచారు..గుంతలలో తాత్కాలికంగా మట్టిని పోసి వదిలేశారు..చిన్నపాటి వర్షం పడ్డా అష్ట కష్టాలే..పైప్ లైన్ లీకైనా ఇబ్బందులు తప్పవు.. ఇక అటుగా ఎవరైనా వాహనదారులు వెళ్తే ఆగుంతలో లేదా మట్టిలో అదుపుతప్పి పడిపోవాల్సిన దుస్థితి..ఇదంతా ఎక్కడో గల్లీలో మారుమూలన జరుగుతుందటే కాదు సాక్షాత్తు రైల్వే బ్రిడ్జి సమీపంలోని ప్రధాన రహదారి దుస్థితి. మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీతో లీకేజీ మరమ్మత్తులకై తవ్విన గుంతలో మట్టి నింపి వదిలేయడంతో అటుగా వచ్చే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంతే కాదు ఇటీవల ఓ వాహనదారుడు ఆగుంతలో పడి ప్రమాదానికి సైతం గురయ్యారు. నిత్యం ఈ రహదారిలోనే ప్రయాణించే అధికారులకు, పాలకులకు మాత్రం ఇదేది పట్టనట్టుగా వ్యవహరిస్తున్న తీరు ఆశ్చర్యానికి గురిచేస్తుందని స్థానికులు వాపోతున్నారు. ఈ మరమ్మత్తులను మిషన్ భగీరథ గుత్తేదారు చేయాల్సి ఉండగా ఆ దిశగా అధికారులు సైతం ఆదేశించకపోవడం చెప్పుకోదగ్గ విషయం ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి వెంటనే పూర్తి స్థాయి మరమ్మత్తులు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. అధికారులు, పాలకులు స్పందిస్తారా లేక చోద్యం చూస్తారా వేచిచూడాలి మరి. ఇదిలా ఉంటే ఇక గల్లీలో పైప్‌లైన్లకై తవ్విన వాటి దుస్థితి మరింత దారుణమనే చెప్పొచ్చు. గల్లీలో సీసీ రహదారులను పగలగొట్టి పైప్‌లైన్‌లను వేయడంతో కొన్ని బస్తీలలో రహదారులు దారుణంగా తయారయ్యాయి. తవ్విన సీసీ రహదారులను మళ్లీ అధికారులు వేయాల్సి ఉన్నా ఆ దిశగా ఆలోచించకపోవడం వెనక ఆంతర్యమేమిటో.

# ఫీజులపేరుతో వేధిస్తే సహించేది లేదు

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఫీజుల పేరుతో వేధిస్తూ హాల్‌టికెట్స్ ఇవ్వకుండా వేధిస్తే కళాశాలల యాజమాన్యాలే బాధ్యత వహించాల్సి ఉంటుందని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి కాంపాటి పృథ్వీ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రేపటి నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు ఉన్నందున విద్యార్థులు ఫీజులు చెల్లించలేదని 80శాతం మంది విద్యార్థులకు హాల్‌టికెట్స్ నిలిపివేయడం సరైందికాదని పేర్కొన్నారు. పరీక్షలకు ఒకే రోజు సమయం ఉన్నందున హాల్‌టికెట్స్ పేరుతో విద్యార్థులను మానసిక ఇబ్బందులకు గురిచేయవద్దని అన్నారు. పరీక్షలకు సంసిద్ధమైన విద్యార్థులను ఫీజుల పేరుతో ఇబ్బందులకు గురిచేయడం వల్ల విద్యార్థులు అవమానానిక గురవుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు కళాశాల యాజమాన్యాలను వేడుకుంటున్న కనికరించకపోవడం బాధాకరమన్నారు. ఉన్నతాధికారులు ఈ విషయంపై స్పందించి విద్యార్థులు హాల్‌టికెట్స్ మంజూరు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు హాల్‌టికెట్స్ ఇవ్వడం లేదని బాధపడొద్దని ఆన్‌లైన్ ద్వారా హాల్‌టికెట్స్‌ను పొందవచ్చని ప్రిన్సిపల్ సంతకం హాల్ టికెట్స్ పై అవసరం లేదని స్పష్టం చేశారు. ఈ విషయం తెలియని విద్యార్థులు, తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్నారని నెట్‌సెంటర్లలో హాల్‌టికెట్స్‌ను డౌన్‌లోడ్ చేసుకుని పరీక్షలకు హాజరు కావచ్చని తెలిపారు.

## టెండర్‌దారుల నుండి దరఖాస్తుల ఆహ్వానం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త: భద్రాచలం పట్టణంలోని పాత కూరగాయల మార్కెట్ ఐటిడిపి రోడ్డు టర్నింగ్ వద్ద, ఆర్టీసీ బస్టాండ్ అవుట్‌గేట్ కల్వర్ట్ వద్ద పే అండ్ యూస్ కమ్యూనిటీ టాయిలెట్స్‌ను గుత్తేదారుడు తన సొంత నిధులతో నిర్మించి 12 సంవత్సరాలు నడుపుకొనుట కొరకు గ్రామపంచాయతీ భద్రాచలం నుండి టెండర్‌దారుల నుంచి దరఖాస్తులు కోరడం జరుగుతుందని కార్యనిర్వాహక అధికారి శ్రీనివాసరావు సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆసక్తి గల టెండర్‌ల దరఖాస్తులను మార్చి 5వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు సమర్పించాలని, మార్చి 6వ తేదీ సాయంత్రం 5గంటల వరకు షెడ్యూల్ ఇచ్చే ఆఖరి తేదీ అని, మార్చి7 మధ్యాహ్నం 3 గంటలకు టెండర్‌లు తెరుచు కార్యక్రమం నిర్వహించబడునని తెలియజేశారు. పూర్తి వివరాలకు గ్రామపంచాయతీ కార్యాలయ పనిదినాల్లో సంప్రదించాలని సూచించారు.

## మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవు: ఎస్ఐ

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త: భద్రాచలం బ్రిడ్జి సెంటర్ నందు భద్రాచలం ఎస్సై శ్రీనివాస్ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాసరావు మాట్లాడుతూ .. వాహనదారులు ఎవరైనా డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. దూర ప్రయాణాలు చేస్తున్నప్పుడు అతి జాగ్రత్తగా వాహనాలు నడపాలని సూచించారు. ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని ఆయన కోరారు. అతివేగం చాలా ప్రమాదకరమని హెచ్చరించారు. ప్రతి ఒక్క వాహనదారులు అన్ని రకాల పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. సరైన పత్రాలు లేని వారికి డ్రంక్ అండ్ డ్రైవ్ పాల్పడిన వారికి సందర్భాన్ని బట్టి కేసు నమోదు చేయడం, జరిమానాలు విధించి కోర్టులో హాజరుపరచడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా వాహనదారులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ వెంకట్రావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## అదుపుతప్పిన ద్విచక్రవాహనం



ఇల్లెందు రూరల్, ప్రభాతవార్త: ఇల్లెందు మండలం మర్రిగూడెంలోని చర్చివద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పడంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ద్విచక్రవాహనం అదుపుతప్పడంతో పక్కనే ఉన్న పైప్‌లైన్ కోసం తవ్విన గుంతలోకి దూసుకెళ్లింది. దీంతో వెంటనే ఇల్లెందు ప్రభుత్వ వైద్యశాలకు క్షతగాత్రులను తరలించగా వైద్యులు వైద్యం అందించారు. ఇందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉండటంతో ఖమ్మంకు మెరుగైన వైద్యం నిమిత్తం తరలించారు.






## ఔట్‌సోర్సింగ్ డైలీవేజ్ వర్కర్ల బకాయివేతనాలు చెల్లించాలి



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్స్‌లో పనిచేసే డైలీవేజ్ ఔట్ సోర్సింగ్ వర్కర్ల వేతనాలను వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి డిమాండ్ చేశారు. సోమవారం వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని లేని పక్షంలో నేటి నుంచి సమ్మె చేపడతామని అధికారికి నోటీసును అందజేశారు. వర్కర్లకు వెంటనే బకాయి వేతనాలను చెల్లించడంతోపాటు జీవో నెం.16 ప్రకారం వర్కర్లను పర్మినెంట్ చేయాలని అన్నారు. వర్కర్లను పర్మినెంట్ చేయాలని హైకోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ తాత్సారం చేస్తున్నారని పేర్కొన్నారు. కరోనా కాలంలో చెల్లించాల్సిన వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇల్లెందు, టేకులపల్లి, ఆళ్లపల్లి, గుండాల మండలాల పరిధిలోని హాస్టల్లలో పనిచేసే వర్కర్లు వేర్వేరుగా సమ్మెనోటీసులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి కృష్ణ, పాయం ముత్తయ్య, బాలయ్య,వినయ్,నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

## ఉచిత పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలి



ఇల్లెందు, ప్రభాతవార్త: భవన నిర్మాణ కార్మికులు కార్మిక శాఖ వెల్ఫేర్ బోర్డు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత ఆరోగ్య పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి కోరారు. సోమవారం సీఐటీయూ కార్యాలయంలో ఉచిత వైద్య పరీక్షలు చేయించుకుంటున్న కార్మికులతో ఆయన మాట్లాడారు. ఈ అవకాశాన్ని లేబర్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సుమారు 50 పరీక్షలను ఈ పరీక్షా కేంద్రంలో ఉచితంగా పరీక్షలు చేస్తున్నారని తెలిపారు. ఇప్పటి వరకు సుమారు 300 మందికి పైగా పరీక్షలను చేయించుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాళ్లూరి కృష్ణ, కామ నాగరాజు, పవన్, వెంకన్న, సత్యనారాయణ, కోటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## భాజపాను అంతమొందించడమే మాదిగల లక్ష్యం



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త: ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించకుంటే రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో భాజపాను అంతమొందిండమే లక్ష్యంగా మాదిగల కార్యచరణ ఉంటుందని మాదిగ ఏజేసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదూరి రవి అన్నారు. సోమవారం నియోజకవర్గ ఇంఛార్జ్ ముత్యాల శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటైన సమావేశంలో మాట్లాడుతూ ఈ నెల 28న మాదిగల అంతం బీజేపీ అంతం నినాదంతో ఖమ్మంలో మొదటి విడత జోడో యాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మాదిగలకు 12శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఖమ్మంలో జరిగే యాత్రను మాదిగలు విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# మూడవసారి కూడా మోడీనే ప్రధాని

## మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ -బీజేపీ శాసన సభ ఫ్లో లీడర్ మహేశ్వర్‌రెడ్డి

**దమ్మపేట ఏజెన్సీ, , ప్రభాతవార్త:** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయమని, మూడవసారి కూడా మోడీనే ప్రధాన మంత్రి అని బీజేపీ శాసన సభ ఫ్లో లీడర్, నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నెమలిపేట గ్రౌండ్‌లో బీజేపీ మండల అధ్యక్షులు జుజ్జూరు చెన్నారావు అధ్యక్షతన బీజేపీ విజయ సంకల్ప యాత్ర బహిరంగ సభలో ఆయన ముఖ్య అతిధులుగా బీజేపీ శాసన సభ ఫ్లో లీడర్, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి , మాజీ ఎమ్మెల్యే గుజ్జుల ప్రేమేంధర్ రెడ్డిలు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడవ సారి బీజేపీ అ ధికారంలోకి రావడం ఖాయమని మళ్లీ ప్రధాన మంత్రి మోడీనే అని అన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని స్కామ్‌లు జరిగాయని, అది స్కామ్‌ల ప్రభుత్వం అని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ అవినీతి మచ్చ లేని నాయకుడని, భారత దేశాన్ని అభివృద్ధి వైపు నడిపించిన గొప్ప ప్రధాని అన్నారు. ప్రపంచం మొత్తం భారతదేశం వైపు చూసేలా చేసిన ఘనద ఆయనదేనని అన్నారు. నరేంద్ర మోడీ అంటే ఒక నమ్మకం అని అన్నారు. గతంలో



తెలంగాణను పరిపాలించిన కేసీఆర్ ప్రభుత్వాన్ని పరోక్షంగా విమర్శించారు. ఇప్పుడు పాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందన్నారు. 412 హామీలు ఇచ్చి అసెంబ్లీ సాక్షిగా మేము ఏ హామీ ఇవ్వలేదని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క అనడం హాస్యస్పదమన్నారు. ప్రధాన మంత్రి యోజన పథకం కింద ఇళ్లు మంజూరు చేస్తే ఇందిరమ్మ ఇళ్లు అని పేరు పెట్టారని అన్నారు. తెలంగాణ అప్పుల్లో ఉంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాన మంత్రి వద్దకు వెళితే 9 వేల కోట్లు ఇచ్చారని తెలిపారు. తెలంగాణలో 17 పార్లమెంట్ సీట్లు, బీజేపి గెలుస్తుందని ధీమా



వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నెరవేర్చాలని లేదంటే కాంగ్రెస్‌కు ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. ఈ భారీ బహిరంగ సభలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాలొగన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాది కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రంగా కిరణ్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి, వినోద్ రావు, గోంగూర వెంకటేశ్వర్లు, వాసుదేవ మరియు స్థానిక నాయకులు శ్రీనివాసరావు, ఉడతనేని విశ్వేశ్వరరావు, పసుపులేటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే ఓవర్ బ్రిడ్జిని ప్రారంభించిన మోడి

**అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త** మండల పరిధిలోని శాంతినగర్ జాతీయ రహదారిపై 93 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించినరైల్వే అండర్ బ్రిడ్జిని సోమవారం భారత ప్రధాని నరేంద్రమోడి వర్చువల్‌గా ప్రారంభించి జాతికి అంకితం చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక శాసన సభ్యులు జారే ఆదినారాయణ హాజరై శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ నోడల్ అధికారి రజనీష్



కుమార్ మాట్లాడుతూ అమృత్ భారత్‌స్టేషన్ పథకంలో భాగంగా దేశవ్యాప్తంగా రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధి, 1500 రోడ్ ఓవర్ బ్రిడ్జిలను ప్రారంభించిజాతికి అంకితం చేశారన్నారు. శాంతినగర్ వద్ద నిర్మించిన ఈ ఓవర్ బ్రిడ్జి వలన ట్రాఫిక్ సమస్యలు తప్పుతాయని, త్వరలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో కొత్తగూడెం నుండి కొవ్వూరుకు రైల్వే లైను ఏర్పాటు చేయనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు రైల్వే సాధన కమిటీ కన్వీనర్ కొదమసింహం పాండురంగాచార్యులు, బిడిసిఎల్ ఛీఫ్‌కమర్షియల్ అధికారి జేమ్స్‌పాల్, ఆర్ అండ్ బి ఇఇ వెంకటేశ్వర్లు, డిఇఇ నాగేశ్వరరావు, తహశీల్దార్ జగదీశ్వరప్రసాద్, పలువురు అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# భద్రాచలంలో న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలి -జీఎస్‌పీ

**చర్ల, ప్రభాతవార్త :** చర్ల మండల కేంద్రంలో జీఎస్పీ సమావేశం కణితి వెంకటకృష్ణ అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సందర్భంగా జీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయిదొర మాట్లాడుతూ .. భద్రాచలం కేంద్రంలో ఆదివాసీ యువత కోసం ఆదివాసీ న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివాసీ విద్యార్థులు డిగ్రీలు, పీజీలు చేసి ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్నారని ఎన్ని ప్రభుత్వాలు వచ్చినప్పటికి ఆదివాసీ యువత మాత్రం నిరుద్యోగులుగానే ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసీ చట్టాలు, జీవోలపై అవగాహన కోసం ఆదివాసీ యువత న్యాయ కళాశాల కోసం ఉద్యమించకతప్పదని అన్నారు. భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల మండలాలలో ప్రభుత్వ భూమిని వలన గిరిజనేతరులు దౌర్జన్యంగా ఆక్రమించుకుని రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేస్తున్నారని, వలస గిరిజనేతరులపై చర్యలు తీసుకోవాలని అదికారులను కోరారు. ఈ సమావేశంలో పూనెం వెంకటేష్, మోహన్, తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే బీఎల్ఆర్ స్టిక్కర్‌తో జోరుగా ఇసుక అక్రమ రవాణా

**వేములపల్లి ప్రభాతవార్త:** అక్రమ ఇసుక దందాపై ఉక్కు పాదం మోపుతామని స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించినప్పటికీ వేములపల్లి మండల పరిధిలోని పలు గ్రామాలలో ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా యధేచ్ఛగా కొనసాగుతుందని పలువురు బహిరంగానే వ్యాఖ్యనిస్తున్నారు. అక్రమ ఇసుక వ్యాపారాన్ని అరికట్టాల్సిన రెవెన్యూ, మైనింగ్, పోలీసు అధికారులు తమదైనా దృష్టి సారించకపోవడంతో అక్రమార్కులు తమదైన శైలిఓల యాదేచ్ఛగా అక్రమ ఇసుక దందాను కొనసాగిస్తున్నారు. దీని కి తోడు అధికారులకు ఇసుక మాఫియా నుంచి ముడుపులు అందుతుండడంతో వీరి వ్యాపారం మూడు టిప్పర్లు, ఆరు ట్రాక్టర్లు అన్నట్లు సాగు తుంది. దీంతో ప్రభుత్వం ఆదాయానికి గండి పడుతోంది. వేములపల్లి మండల పరిధిలోని రావుల పెంట, కామేపల్లి గ్రామాల సమీపంలోని మూసి వాగు నుంచి ఇసుకను రాత్రి పగలు తేడా లేకుండా వందలాది ట్రాక్టర్ల ద్వారా అక్రమార్కులు మిర్యాలగూడెం, సూర్యాపేట, తిప్పర్తి ప్రాంతాలకు ఇసుకను తరలిస్తున్నారు. ప్రభుత్వ అనుమతితో ఆన్‌లైన్ రషీదు ఉంటేనే ఇసుక రవాణా చేయాలి, కానీ ఎలాంటి అనుమతులు లేకుండానే అధికారులకు మాముళ్లు అందజేస్తూ తమ వ్యాపారాన్ని యధేచ్ఛగా కొనసాగిస్తున్నారు. మార్కెట్‌లో ట్రాక్టర్ ఇసుక రూ.5500 ఉండడంతో వీరి అక్రమ ఇసుక మూడు పువ్వులు ఆరు కాయలు అన్న చందంగా కొనసాగుతోంది. ఇసుకను రాత్రి వేళలో డంపు చేస్తూ తెల్లవారు జామను ట్రాక్టర్లు, వాహనాలతో తరలిస్తున్నారు. ఈ విషయమై స్థానికులు పోలీసులు, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా నామమాత్రపు తనిఖీలు చేపట్టి చేతులు దులుపుకొంటున్నారు తప్ప కట్టుదిట్టమైన చర్యలుతీసుకోవడంలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.




## ఖమ్మంలో జరిగే జాతీయ మహాసభలు జయప్రదం చేయాలి



**దమ్మపేట, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** మార్చి 3,4,5 తేదీల్లో ఖమ్మంలో జరిగే సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ యూనిటీ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ(ఎంఎల్)మాస్‌లైన్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అమర్లపూడి రాము పిలుపు నిచ్చారు. సోమవారం మండల పరిధిలోని జమేదారు బంజరలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా, పిసిసి సిపిఐ(ఎంఎల్), సిపిఐ(ఎంఎల్) ఆర్‌ఐలు మూడు పార్టీలు ఐక్యమై సిపిఐ(ఎంఎల్)మాస్‌లైన్ నే ఒక కొత్త పార్టీగా ఆవిర్భవించిందన్నారు. దేశంలో బడా బూర్జువా వర్గం ద్వారా సామ్రాజ్యవాదులు వారి అణచివేత దోపిడి విధానాలను కొనసాగిస్తుందన్నారు. మతోన్మాదం పెంచి పోషిస్తున్న బిజెపి, ఆర్ఎస్ఎస్ విధానాలకు వ్యతిరేకించాలని మనుషులంతా స్వేచ్ఛా సమానత్వంతో జీవించాలని అన్నారు. ఖమ్మంలో జరుగు ఈ జాతీయ బహిరంగ సభలకు మండలం నుండి అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తోడెం దుర్గమ్మ, కాకా వెంకటేష్, కుర్సం ముత్యాలరావు, తాటి సత్యం, కుంజా కాంతారావు, తూము రాముడు, బండి ఆదినారాయణ, వెంకటేష్, చాపా ముత్యాలరావు, ప్రసాద్, కుంజా రాజు తదితరులు పాల్గొన్నారు.

## అపార్ట్‌మెంట్‌లో చోరీ

**అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** మండల కేంద్రం అశ్వారావుపేటలో పట్టపగలు చోరీ జరిగింది. పట్టణంలోని ఆల్ల అంజయ్య రెసిడెన్సీలోని ఓ ప్లాట్‌లో ఎవరూ లేని సమయంలో దొంగలు ప్రవేశించి బీరువా పగులగొట్టి చోరీకి పాల్పడ్డాడు. గృహ యజమాని విజయకృష్ణ ప్లాట్‌కు వచ్చే సరికి ఇంట్లో చోరీ జరగడాన్ని గుర్తించారు. దొంగలు 4కాలుల బంగారు గొలుసు, రెండు ఉంగరాలు, రూ. 25వేల నగదు ఎత్తుకెళ్ళిపోయారని బాధితుడు వాపోయాడు.



## అంతుచిక్కని వ్యాధితో బాధపడుతున్న యువతి

### మెరుగైన వైద్యానికి భరోసా కల్పించిన ఎమ్మెల్యే

**దమ్మపేట, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** మండల కేంద్రం దమ్మపేట పట్టణానికి చెందిన 16ఏళ్ళ యువతి అంతుచిక్కని వ్యాధితో బాధపడుతూ ఇబ్బందులు పడుతుంది. కాగా సోమవారం అశ్వారావుపేట నియోజకవర్గ శాసన సభ్యులు జారె ఆదినారాయణ యువతిని పరామర్శించారు. ఈ క్రమంలో కుటుంభీకులతో మాట్లాడి విషయాలు తెలుసుకున్న ఎమ్మెల్యే జారె. అంతుచిక్కని వ్యాధితో బాధపడుతున్న మా పాపను అనేక వైద్యశాలలకు తీసుకువెళ్ళామని, ఎన్ని హాస్పిటల్స్ చుట్టూ తిరిగినా ఫలితం లేదని ఎమ్మెల్యే ముందు తమ గోడును వెలిబుచ్చుకున్నారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే జారె పాపను తీసుకొని హైదరాబాద్ రావాలని సూచించారు. అక్కడ అవసరమైన మెరుగైన వైద్యాన్ని దగ్గరుండి ఉచితంగా చేపిస్తానని కుటుంభీకులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## ఆదర్శజీవి తుమ్మలపల్లి శాంతమ్మ-భర్త మార్గంలో నడిచిన ధన్యజీవి

**కారేపల్లి, ఫిబ్రవరి 26, (ప్రభాతవార్త) :** సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నేత తుమ్మలపల్లి అప్పయ్య సహధర్మచారిణి తుమ్మలపల్లి శాంతమ్మ ఆదర్శజీవి అని ప్రముఖ కవి జయరాజ్, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర నాయకులు రాయల చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్యలు సోమవారం పేర్కొన్నారు. కారేపల్లి మండలం మాదారంలో తుమ్మలపల్లి శాంతమ్మ సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా శాంతమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కవి జయరాజ్ అమరులను కీర్తిస్తూ పాటలు పాడారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.... తుమ్మలపల్లి అప్పయ్య తాను నమ్మిన సిద్ధాంతం కోసం కుటుంబానికి మార్గనిర్దేశ్యం చేసి అదే మార్గంలో





నడిపించారన్నారు. అప్పయ్య అమరుడైనా జీవితభాగస్వామి శాంతమ్మ తన కుమారులను కమ్యూనిస్టులుగా మార్చారన్నారు. ఉద్యమంలో పెద్దకుమారుడు తుమ్మలపల్లి హన్మంతరావు అమరుడైనాడని, చిన్న కుమారుడు సీనియర్ జర్నలిస్టుగా తుమ్మలపల్లి ప్రసాద్ అదే మార్గంలో ఆదర్శభావాలతో నడవటం ఆ కుటుంబం ఉక్కు క్రమశిక్షణకు నిదర్శనమన్నారు. అమరులైన తుమ్మలపల్లి అప్పయ్య శాంతమ్మ, తుమ్మలపల్లి హన్మంతరావు నేటి తరానికి మార్గదర్శకులన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు (డీవీ), సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ నాయకులు చంద్రా అరుణ, గుగులోత్ తేజా, ఎన్వీ రాకేష్, దారావతన సక్రు, పులకాని సత్తిరెడ్డి, రావుల నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు పులగండ్లమాధవరావు పాల్గొన్నారు.

# యథేచ్ఛగా రహదారి ఆక్రమణలు

### నోటీసులతో దులుపుకున్న గ్రామ పంచాయతీ- రహదారులపైనే ఇసుక రాళ్ళు

### ప్రేక్షక పాత్రలో మండల అధికారులు-చోద్యం చూస్తున్న గ్రామ పంచాయితీ

### డ్రైనేజీలు దాటి వచ్చిన చిరు వ్యాపారులు స్టేషన్ రహదారిలో ట్రాఫిక్ జామ్ సమస్య

**కారేపల్లి,ఫిబ్రవరి 26, (ప్రభాతవార్త) :** కారేపల్లి ప్రధాన రహదారి మార్గం బస్టాండ్ సెంటర్ పోలీస్ స్టేషన్‌కు వెళ్ళే రహదారి మార్గం, రైల్వే స్టేషన్ మార్గాలలో డ్రైన్లు దాటి వచ్చి విక్రయాలు కొనసాగిస్తున్న పట్టించుకునే నాథుడే లేదు. పోలీస్ స్టేషన్‌కు వెళ్ళే రహదారి మార్గంలో 10రోజులుగా రహదారిపైనే కంకర, ఇసుక ఉండటంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్న మండల అధికారులు



మాత్రం ప్రేక్షక పాత్ర వహించడం గమనార్హం. ఇకపోతే గ్రామ పంచాయితీ ఇటీవల పలువురికి నోటీసులిచ్చారు. కానీ ఆక్రమణల తొలగింపు మాత్రం చేపట్టకపోవడం కొస మెరుపు. ప్రతినిత్యం రద్దీగా ఉండే కారేపల్లి రైల్వే స్టేషన్‌కు వెళ్ళే రహదారి మార్గంలో కూరగాయల



దుకాణాలు చిరువ్యాపారులు, రహదారి మార్గంపైనే విక్రయాలు కొనసాగిస్తుండడంతో వాహనాల రాకపోకలు పాదచారులకు తీవ్ర ఇబ్బంది కలుగుతుంది. రహదారులపై ఆక్రమణలను తొలగించాల్సిన పంచాయితీ సిబ్బంది "నిమ్మకు నిరేత్తినట్లు"గా వ్యవహరిస్తూ ఉదాసీనత ఇంకా వ్యవహరించడంతోనే ఈ సమస్య ఉత్పన్నమౌతుందని స్పష్టమౌతుంది. మండల కేంద్రమైన కారేపల్లి గ్రామానికి ప్రతిరోజు గ్రామ పంచాయతీల నుండి వందలాది మంది ప్రజలు ఇతర ప్రాంతాల వారు రైలు ప్రయాణం నిమిత్తం వెళ్ళే ప్రయాణీకులు స్టేషన్ బజార్ మార్గాన్ని ప్రయాణించాల్సి వస్తుంది. ఇకపోతే రహదరాజ మార్గంపైనే వాహనాలు నిలిపివేయడంతో పాటు కొనుగోలు చేసే వ్యక్తులతో విపరీతంగా రద్దీ ఏర్పడుతుంది. గత కొన్ని నెలల క్రితం ఈ మార్గంలో డ్రైనేజీ ఆక్రమణలు తొలగించడంతో పాటు రహదారి మార్గంపై దుకాణాలను తొలగించిన క్రమంలో రాకపోకలకు మార్గం సుఖమయమైంది. అయితే ఇటీవల రాజీవ్ విగ్రహం వద్ద కూరగాయాల దుకాణం ఏర్పాటు చేయడంతో పాటు డ్రైనేజీ దాటి కూల్ డ్రింక్ ట్రేలు దుకాణాల ముందు కట్టడాలు, డ్రైనేజీ దాటి ఏర్పాటు చేశారు. దీంతో మరొకసారి రహదారి మార్గంపై ప్రయాణం కష్టతరంగా మారింది. ఈ పరిస్థితి ఇలా ఉంటే



రహదారులు భవనాల శాఖ సిబ్బంది , పర్యవేక్షించాల్సిన గ్రామ పంచాయితీ అధికారులు సరైన చర్యలు తీసుకోకపోవడమే ఇలాంటి పరిస్థితి ఉత్పన్నమైందని విమర్శలు వస్తున్నాయి. మొక్కుబడిగా సంబంధిత కనీస సరిమానాలు వేయటం కూడా గ్రామపంచాయితీ విస్మరించిందంటే అర్థం చేసుకోవాలి. ఇప్పటికైనా మండల అధికారులు, గ్రామపంచాయితీ జోక్యం చేసుకొని డ్రైనేజీల ఆక్రమణను స్టేషన్ బజారు రహదారి మార్గంలో వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా చూడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## ఇంటర్ పరీక్షలకు విస్తృత ఏర్పాట్లు

**కారేపల్లి, ఫిబ్రవరి 26, (ప్రభాతవార్త) :** ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు ముమ్మరంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ నెల 28వ తేదీ నుంచి ప్రారంభమయ్యే పరీక్షలకు మండల వ్యాప్తంగా ఉన్న ఇంటర్మీడియట్ విద్యార్థులకు గాను 2కేంద్రాల్లో పరీక్షలు రాసేందుకు అనుగుణంగా అధికారులు సోమవారం ఏర్పాట్లు చేశారు. కారేపల్లిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఆదర్శ కళాశాలలను పరీక్ష కేంద్రాలుగా ఏర్పాటు చేశారు. కారేపల్లిలో ఆయా పరీక్షా కేంద్రాలు ముఖ్య అధికారులు దుర్గాప్రసాద్, రాంప్రసాద్‌లు మాట్లాడుతూ..... ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 277మంది మొదటి సంవత్సరం విద్యార్థులు, 212మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు, ఆదర్శ కళాశాలలో 293మంది మొదటి సంవత్సరం విద్యార్థులు 263మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు.

విద్యార్థులకు అనుగుణంగా దాదాపుగా ఏర్పాటు చేశామన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144సెక్షన్ అమలులో ఉంటుందని విద్యార్థులు ఉదయం 8.15గంటల నుండి పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారని, ఉదయం 9గంటల నుంచి 12గంటల వరకు పరీక్ష సమయం ఉంటుందన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద జిరాక్స్ సెంటర్‌లను మూసివేయడం జరుగుతుందని, ఎవరైనా తెరిచినట్లు కనిపిస్తే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. విద్యార్థుల సౌకర్యం కోసం పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిబిరం అందుబాటులో ఉంటుందన్నారు. నిర్ణీత సమయానికి ఒక నిమిషం ఆలస్యమైనా అనుమతించేది లేదని ఈ విషయాన్ని విద్యార్థులు పరిగణంలోకి తీసుకొని సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని అన్నారు. దూరప్రాంతాల నుంచి వచ్చే వారు ఖచ్చితమైన రవాణా సౌకర్యాన్ని ఏర్పాటు చేసుకొని ప్రశాంతమైన వాతావరణంలో పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు.




## వైరా అసిస్టెంట్ మోటారు వాహన అధికారిని కలిసిన తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక నాయకులు



**వైరా, ఫిబ్రవరి26,(ప్రభాతవార్త):** వైరా అసిస్టెంట్ మోటారు వాహన అధికారిగా బాధ్యతలు స్వీకరించిన వరప్రసాద్‌ను తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో రవాణాశాఖ వైరా యూనిట్ కార్యాలయంలో కలిసి అధికారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక నాయకులు కంకణాల అర్జునరావు, సంపసాల వరదరాజు, ఒర్సు శ్రీనివాసరావు, నల్లగట్ల బాబు, పూర్ణకంటి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ నాయకురాలు కొల్లి హైమావతికి నివాళి

**వైరా, ఫిబ్రవరి26,(ప్రభాతవార్త):**



వైరా మున్సిపాలిటీ 8వ వార్డులో సిపిఐ సీనియర్ నాయకురాలు కామ్రేడ్ కొల్లి హైమావతి(80) విషయం తెలుసుకున్న సిపిఐ మండల కార్యదర్శి యావాల గోపాలరావు, మండల సమితి ఇంటికి వెళ్లి హైమావతి భౌతికకాయం వద్ద జెండా కప్పి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నివాళి అర్పించిన వారిలో వైరా పట్టణ కార్యదర్శి మిట్టపల్లి రాఘవరావు, గారపాటి అశోక్, కొండా రామకృష్ణ, మూడు కొండ, షేక్ షరీఫ్, గింజుపల్లి జనర్దాన్, లక్ష్మణాచారి తదితరులు ఉన్నారు.

## పేద మహిళలకు చేతన ఫౌండేషన్ చేయూత...




**కారేపల్లి,ఫిబ్రవరి 26, (ప్రభాతవార్త) :** కారేపల్లి మండలం మాదారంలో అమరురాలు తుమ్మలపల్లి శాంతమ్మ జ్ఞాపకార్థం, చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద మహిళలకు కుట్టుమిషన్లను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాదారంలో జరిగిన తుమ్మలపల్లి శాంతమ్మ సంస్మరణ సభలో ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు (డీవీ), కార్యదర్శి పోటు ప్రసాద్, మాస్‌లైన్ రాష్ట్ర నాయకులు రాయల చంద్రశేఖర్ చేతుల మీదుగా మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా చేతన్ ఫౌండేషన్ సేవలను వారు కొనియాడారు. పేదలు ఆర్థికంగా నిలదొక్కుకోవటానికి స్వచ్ఛంద సంస్థలు, దాతలు సాయం చేయటం అభినందనీయమన్నారు. మరిన్ని సేవా కార్యక్రమాల ద్వారా బాధితులు, పేదలను అక్కున చేర్చుకోవాలని ఆకాంక్షించారు.

# మూడవ సారి కూడా మోడియే ప్రధాని

**- బీజేపి శాసనసపక్ష నాయకులు ఏలేటి**

కల్లూరు, ఫిబ్రవరి 26, (ప్రభాతవార్త)

మూడవ సారి కూడా మోడియే ప్రధాన మంత్రి అవుతారని బిజెపి శాసనసభ పక్ష నాయకులు ఏలేటి మహేశ్వరరెడ్డి పేర్కొన్నారు. బీజెపి సంకల్పయాత్ర సోమవారం సాయంత్రం కల్లూరు చేరుకున్న సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో భారతదేశం 5వ ఆర్థిక శక్తిగా మోదీ తయారుచేశారన్నారు. ఈ సారి అధికారంలోకి వచ్చి 3వ ఆర్థిక శక్తిగా దేశాన్ని తయారుచేస్తారని పేర్కొన్నారు. 400 పైగానే ఎంపి సీట్లు బిజేపి గెలవడం ఖాయం అన్నారు. తెలంగాణలోనూ బీజేపి ఎక్కువ సీట్లు వచ్చేలా ప్రజలు ఓట్లు వేయాలన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో ఓపెన్ కాస్ట్లను వ్యతిరేకిస్తుంటే ఇక్కడ మాత్రం ఓపెన్ కాస్టులేంటని ప్రశ్నించారు. ఇద్దరు మంత్రులు ఈ





ప్రాంతం వారై ఉండి ఓపెన్ కాస్ట్లు ఉన్నాయేంటన్నారు. ఓపెన్‌కాస్ట్ బొగ్గు గనులు ఉండటం వలన సమీప గృహాలకు చెందిన ప్రజలు ఇబ్బందులు పడతారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు కావడం లేదన్నారు. భారతీయ జనతా పార్టీ వస్తేనే అట్టడుగు, బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి చెందుతారని స్పష్టం చేశారు. ముందుగా ఎన్ఎస్‌పి క్రాస్ రోడ్డు నుంచి కార్లు, ద్విచక్ర వాహనాలతో ర్యాలీగా వచ్చారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు గెల్లా సత్యనారాయణ, ఖమ్మం పార్లమెంటరీ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు, జిల్లా నాయకులు తాండ్ర వినోదరావు, గోంగూర వెంకటేశ్వరరావు, దేవకి వాసుదేవరావు, అంకిరెడ్డి సుధీర్‌రెడ్డి, మండల నాయకులు గుమ్మా రామకృష్ణ, గుండవనేని అనిల్, తుమ్మలపల్లి పెద్ద పుల్లారావు, పానుగంటి కృష్ణయ్య, అంకిరెడ్డి సుధీర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి
## - తల్లాడలో విషాదం

తల్లాడ, ఫిబ్రవరి 26, (ప్రభాతవార్త)



భర్త మరణానంతరం కుమారులతో కలిసి జీవిస్తుండగా రోడ్డు ప్రమాదంలో కుమారుడిని కూడా కోల్పోవడంతో తల్లాడలో విషాదం అలుముకుంది. తల్లాడకు చెందిన సాలె జ్యోతి ఆశా కార్యకర్తగా పనిచేస్తుండగా, పది సంవత్సరాల క్రితం భర్త మృతిచెందగా, తన ఇద్దరు కుమారులతో కలిసి చదివించుకుంటూ తాను ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తగా పనిచేస్తుంది. తన ఇద్దరు కుమారులను చదివించుకుంటుండగా గోవర్ధన్ (18) డిగ్రీ ఫైనలియర్ చదువుతూ ప్రైవేట్ మార్కెటింగ్ చేసుకుంటూ తల్లికి చేదోడు వాదోడుగా కుటుంబాన్ని పోషిస్తుండగా ఆదివారం రాత్రి వైరా మండలం పినపాక వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొని గోవర్ధన్ మృతిచెందడంతో కుటుంబ పరిస్థితి వర్ణనాతీతంగా ఉంది. విషయం తెలిసిన వెంటనే వైద్యాధికారి డాక్టర్ రత్న మనోహర్, సిహెచ్ఓ భాస్కర్, సూపర్‌వైజర్ కొత్తా పెద్ద పుల్లయ్య, ఆరోగ్య సిబ్బంది జ్యోతి ఇంటికి వెళ్ళి పరామర్శించి, ధైర్యంగా ఉండాలని, తాము కూడా అండగా ఉంటామని భరోసా కల్పించారు.

## రోడ్డు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే



దుమ్ముగూడెం, (ప్రభాతవార్త) :

కొత్తదంతెనం గ్రామపంచాయతీలోని సుమారు రూ.10లక్షలు ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టే గ్రావెల్ రోడ్డు నిర్మాణ పనులను భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు సోమవారం ప్రారంభించారు. ఆర్ అండ్ బీ రోడ్డు నుండి తాలిపేరు కెనాల్ వరకు సుమారు 900ల మీటర్ల వరకు గ్రావెల్ రోడ్డు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. అలాగే సుమారు రూ.5లక్షల సీడీపీ నిదులతో చేపట్టే సీసీ రోడ్డు నిర్మాణ పనులను కూడా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేసులక్ష్మి, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు అన్నె సత్యనారాయణమూర్తి, కణితి రాముడు, తునికి కామేశ్వరరావు, అపకా వీరాజు, కాలువ పూర్ణయ్య, దామెర్ల శ్రీనివాస్, తోట రమేష్, మోతుకూరి శ్రీకాంత్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో రైతు మృతి

నాగారం, (ప్రభాతవార్త) :

విద్యుత్ షాక్‌తో రైతు మృతి చెందిన సంఘటన నాగారం మండల పరిధిలోని మాచిరెడ్డిపల్లి గ్రామంలో సోమవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. మట్టగజ్జి అవిలయ్య(48) తన వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి మోటార్ ఆన్ చేయడానికి ప్రయత్నించగా విద్యుత్ తీగలు కాలికి తగలడంతో విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు.

## దాతృత్వం చాటుకున్న డాక్టర్ మట్టా దయానంద్



పెనుబల్లి రూరల్, ఫిబ్రవరి 26, (ప్రభాతవార్త)

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ మండల పరిధిలోని నీలాద్రి అటవీ ప్రాంతం సమీపంలో ఆకలితో అలమటిస్తున్న వానరాలకు ఆహారంగా అరటి పండ్లను అందించి దాతృత్వం చాటుకున్నారు. సోమవారం ఉదయం నీలాద్రి దేవస్థానానికి వెళుతున్న సమయంలో నీలాద్రి సమీపంలో ఆహారం లభించక ఉన్న మూగ జీవాల వేదనను చూసిన ఆయన అరటిపండ్లను తెప్పించి, స్వయంగా వానరాలకు అందజేశారు.

## కిష్టయ్య బంజర్ సమస్యలపై మట్టాను కలిసిన పసుపులేటి, తోట



కల్లూరు, ఫిబ్రవరి 26, (ప్రభాతవార్త)

మండల పరిధిలోని కిష్టయ్య బంజర్ గ్రామానికి చెందిన గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుపులేటి శ్రీనివాసరావు, తోట సుబ్బారావులు తమ స్వంత గ్రామమైన కిష్టయ్య బంజర్ గ్రామానికి గత బీఆర్ఎస్ పార్టీ హయాంలో ఎక్కడ సమస్యలు అక్కడే ఉన్నాయని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్‌ను సోమవారం సత్తుపల్లిలో తన నివాసంలో పసుపులేటి, తోట కలిసి గ్రామ సమస్యలు గురించి వివరించారు. సానుకూలంగా స్పందించిన డాక్టర్ మట్టా సమస్యల పరిష్కారంకై హామి ఇవ్వటం పట్ల వారు మట్టాకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పసుపులేటి శ్రీనివాసరావు, తోట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి వార్త

## ఎరువుల నిల్వలను తనిఖీ చేసిన సత్తుపల్లి ఏడిఏ



పెనుబల్లి, ఫిబ్రవరి 26, (ప్రభాతవార్త)

సత్తుపల్లి వ్యవసాయ సహాయ సంచాలకులు ఉల్లోజు నరసింహారావు సోమవారం మండల పరిధిలోని ఎరువుల షాప్‌లలో ఉన్న ఎరువుల నిల్వలను తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా నిల్వలను ఫెర్టిలైజర్ ఇన్వెంటరీ వెరిఫికేషన్ సిస్టమ్ ఆప్ నందు నమోదు చేశారు. అనంతరం కారాయిగూడెం గ్రామంలో పంట నమోదు కార్యక్రమాన్ని క్రాప్ బుకింగ్ ఎన్హాన్స్‌మెంట్ ఆప్‌లో పంటల వివరాలు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ అధికారి, కారాయిగూడెం వ్యవసాయ విస్తరణ అధికారి కుమారి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్లకు శంకుస్థాపన



తల్లాడ, ఫిబ్రవరి 26, (ప్రభాతవార్త)

మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో నిర్మిస్తున్న సీసీ రోడ్లకు ఆ గ్రామ మాజీ సర్పంచ్ మారెళ్ళ మమత సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా మంజూరైన ఈ రోడ్లను నాణ్యతా ప్రమాణాలతో నిర్మించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నారుగూడెం సొసైటి డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు, మాజీ ఎంపిటిసి తాళ్ళ జోసెఫ్, కాంగ్రెస్ నాయకులు తుమ్మలపల్లి రమేష్, యల్లంకి వెంకటేశ్వరరావు, పొన్నం కృష్ణయ్య, గోవిందు శ్రీనివాసరావు, గోవిందు సురేష్, తోట వెంకటేశ్వర్లు, కోసూరు రామారావు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## శివరాత్రి మహోత్సవాల
## గోడ పత్రికల ఆవిష్కరణ



పెనుబల్లి రూరల్, ఫిబ్రవరి 26, (ప్రభాతవార్త)

మండల పరిధిలోని శ్రీ నీలాద్రీశ్వరస్వామి ఆలయంలో శివరాత్రి సందర్భంగా నిర్వహించే మహోత్సవాల గోడ పత్రికలను సోమవారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయనకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్, నీలాద్రి ఆలయ చైర్మన్ చీకటి నరసింహారావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతుల ప్రదానం

**కామేపల్లి, ప్రభాతవార్త:**

కామేపల్లిలో బోడిపూడి ఫౌండేషన్ నిర్వాహకులు రాజా ఆధ్వర్యంలో జరిగిన కామేపల్లి, కారేపల్లి మండలాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో ఫైనల్ విజేతలను ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ ఆఫీస్ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ మేకలమల్లిబాబు యాదవ్ సోమవారం అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ.... క్రికెట్ ఆట సమైఖ్యతను తెలియజేస్తుందని, క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని చూపించాల్సిన అవసరం ఉందని, ఆటలు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని, ఇలాంటి టోర్నమెంట్‌లను ప్రభుత్వం ప్రోత్సహించి మంచి క్రీడాకారులను తయారు చేయాల్సిన బాధ్యత ఉందని అన్నారు. అనంతరం మొదటి బహుమతి కారేపల్లి మండలంకు రూ. 15వేలు, రెండవ బహుమతి కామేపల్లి మండలంకు రూ. 8వేలు నగదును అందజేశారు. టోర్నమెంట్ నిర్వాహకులు బోడేపూడి రాజాను, మంచినీటి సౌకర్యం కల్పించిన అయ్యప్ప ట్రస్ట్‌కు చెందిన మంద్రు పుల్లయ్య గురుస్వామి తదితరులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో బోడేపూడి ట్రస్ట్ ఫౌండేషన్ అధ్యక్షులు రాజా, ఎస్సై పి. ప్రవీణ్‌కుమార్, కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి, ఎంపీటీసీలు నల్లమోతు లక్ష్మయ్య, గుగులోత్ గబ్రు నాయక్, సునీత, ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అజ్మీర సుశీలబాయి, క్రికెట్ నిర్వాహక కమిటీకి చెందిన సుమన్, ఇమ్మడి రామనాథం, గట్టికొప్పుల నారాయణరెడ్డి, బొడ్డు లక్ష్మీనారాయణ, మేకపోతుల మహేష్, బద్దల శేఖర్, ఇట్ట శ్రీను, చల్ల రామకృష్ణ, పుల్లయ్య, పలువురు ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు భారీ ఎత్తున పాల్గొన్నారు.



# హరిచంద్రాపురం అభయాంజనేయస్వామి ఆలయం అభివృద్ధికి తోడ్పడండి...

## ఆలయ కమిటీ చైర్మన్ గుగులోత్ రాందాస్ నాయక్

**కామేపల్లి, ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం రామకృష్ణాపురం గ్రామ పంచాయితీ పరిధిలోని హరిచంద్రపురంలోని అభయాంజనేయస్వామి ఆలయం అభివృద్ధికి చేయూతనివ్వాలని ఆలయ కమిటీ చైర్మన్ గుగులోత్ రాందాస్‌నాయక్, కమిటీ సభ్యులు, గ్రామస్తులు కోరారు. ఆలయ ప్రాంగణంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ.... గ్రామంలో సుమారు రూ. 15లక్షలు వెచ్చించి ఆలయాన్ని నిర్మించడం జరిగిందని తెలిపారు. ఆలయంలో పూజా కార్యక్రమాలతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలను కూడా సాంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తుల్లో ఆధ్యాత్మికత జీవనాన్ని అలవరుస్తున్నట్లు వివరించారు. ఆలయం చుట్టూ ప్రహారీగోడ, గేట్ లేకపోవడం, మంచినీటి బోరు సదుపాయం లేకపోవడంతో భక్తులు అవస్థలు పడుతున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆలయం మరీంత అభివృద్ధికి ముఖ్యంగా ఆలయం చుట్టూ ప్రహారీగోడ నిర్మాణానికి, భక్తుల సౌకర్యార్థం మంచినీటి సదుపాయం కల్పనకు బోరు నిర్మాణానికి తోడ్పడాలని కోరారు. ఈ సమావేశంలో ఆలయ కమిటీ చైర్మన్ గుగులోత్ రాందాస్ నాయక్‌తో పాటు ఆలయ కమిటీ సభ్యులు జర్పుల లాల్‌సింగ్, అజ్మీర ప్రసాద్, జర్పుల భాస్కర్, బి. లాలు, భూక్యా మదారు, జర్పుల శ్రీహరి, ఆంగోత్ గాంధీ, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





# హ్యాండ్ బోరుకు మరమ్మత్తులు

## చైన్ బ్లాక్ టెక్నిక్‌తో వినియోగంలోకి మంచినీటి బోరు

**కామేపల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:**

కామేపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని ప్రధాన రహదారి వెంబడి గల హ్యాండ్ బోర్ మరమ్మత్తులకు గురై గత కొన్ని సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉంది. సోమవారం స్థానిక ప్రజలకు ఉపయోగార్థం చైన్ బ్లాక్ టెక్నిక్‌తో భూగర్భంలో ఇరుకున్న హ్యాండ్ బోర్ పైపులను వెలికి తీసి, పూర్తి స్థాయిలో మరమ్మత్తులు నిర్వహించి ప్రజలకు వాడుకలోకి తీసుకురావడం జరిగింది. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సెక్రటరీ పెంద్ర అనిల్‌కుమార్, గ్రామ పంచాయితీ ఉద్యోగులు, బోర్ మెకానిక్ ఎర్రబోయిన లక్ష్మీనారాయణ, మహమ్మద్ షరీప్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధిహామి కూలీల పెండింగ్ వేతలాలు వెంటనే చెల్లించాలి

## ..వ్యకాస నాయకులు ధనుంజయ్ నాయుడు

**పెన్‌పహాడ్, 26ఫిబ్రవరి, ప్రభాతవార్త :**

గత రెండు నెలలుగా పెండింగ్‌లో ఉన్న ఉపాధి కూలీల వేతనాలను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయ్ నాయకుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఉపాధి కూలీల పని జరిగే ప్రదేశానికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పని ప్రదేశాలలో త్రాగు నీరు లేదని, ఫస్ట్ ఎయిడ్ కిట్లు అందుబాటులో ఉంచాలని, గర్భిణిలకు, వికలాంగులకు చేయగలిగే పనులు మాత్రమే చూపించాలన్నారు. పని ప్రదేశాలలో కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలని అన్నారు. 200ల రోజుల పని దినాలు కల్పించాలని, రోజువారి వేతనం 700 అందేలా చర్యలు చేపట్టాలని, బడ్జెట్‌లో నిధులు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, రాష్ట్ర రైతు సంఘం జిల్లా కమిటి సభ్యులు కత్తి శ్రీనివాస్, యల్లబోయిన సింహాద్రి, ఉపాధికూలీలు కౌసల్య, సైదమ్మ, అలివేలు, తదితరులు పాల్గొన్నారు.






# బిజేపి విజయ సంకల్ప రథయాత్ర విజయవంతం చేయండి



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:**

బిజేపి విజయ సంకల్ప రథయాత్ర విజయవంతం చేసేందుకు బిజేపి శ్రేణులు కృషి చేయాలని బిజేపి రాష్ట్ర నాయకుడు కనగాల వెంకటరామయ్య పిలుపు నిచ్చారు. బిజేపి శ్రేణులు ఐక్యంగా పని చేయాలని ఆయన కోరారు. సోమవారం నేలకొండపల్లి లోని మండల బిజేపి పార్టీ కార్యాలయం నందు జరిగిన మండల బిజేపి పార్టీ సమావేశంలో కనగాల వెంకటరామయ్య మాట్లాడుతూ బిజేపి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ, పథకాలను గ్రామీణ ప్రాంత ప్రజలకు వివరించి చైతన్య పర్చాలని ఆయన చెప్పారు. ఈ నెల 27వ తేదీన కూసుమంచిలో జరిగే బిజేపి విజయ సంకల్ప యాత్రను బిజేపి పార్టీ, దాని అనుభంద సంఘాల నాయకులు, కార్యకర్తలు జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజేపి రా ష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి కళ్ళెం విజయరెడ్డి, బిజేపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యుడు షేక్. షరీఫుద్దీన్, కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్, బిజేవైఎం జిల్లా అధ్యక్షుడు అనంతు ఉపేందర్, జిల్లా నాయకులు కోటి హనుమంతరావు, నేలకొండపల్లి మండల బిజేపి అధ్యక్షుడు మనె న కృష్ణారావు, బిజేపి మండల ప్రధాన కార్యదర్శులు పాగర్తి సుధాకర్, సూరేపల్లి జ్ఞానరత్నం, మండల బిజేపి నాయకులు నున్నా వెంకయ్య, సయ్యద్ మోహినుద్దీన్, బాజా రామకృష్ణ, నాగుల్‌మీరా, కందరబోయిన గోపి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినులకు ఏకాగ్రత ఎంతో అవసరం



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:**

పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థినులు మనోధైర్యంతో, ఆత్మవిశ్వాసం, ఏకాగ్రతతో పరీక్షలకు హాజరు కావాలని శాన్వి హాస్పిటల్ న్యూరో సైక్రియాటిస్ట్ డాక్టర్ శివకృష్ణ వెల్లడించారు. సోమవారం నేలకొండపల్లి సమీపం లోని ప్రభుత్వ సాంఘిక, సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల నందు విద్యార్థినులకు పరీక్షల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక గురుకుల పాఠశాల ప్రిన్స్‌పాల్ ప్రమీల, ఏపిఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పప్పుల రమణ, తిరుమలాయ పాలెం గురుకుల పాటశాల పేరెంట్స్ కమిటి చైర్మన్ పప్పుల వేణుగోపాల్, పాఠశాల పేరెంట్స్ కమిటి చైర్మన్ సుధాకర్, సభ్యులు తిప్పర్తి సైదులు, తంగిరాల నర్సింహరావు, శాన్వి హాస్పిటల్ మేనేజర్ చింతమల్ల అంజయ్య, మార్కెటింగ్ మేనేజర్ వెంకటనారాయణ, అధ్యాపక బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు.

# చెట్ల నరికివేతతో పర్యావరణానికి చేటు

**మోతె, 26ఫిబ్రవరి, ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు లక్షల రూపాయలు వెచ్చించి ప్రకృతివనం పేరుతో చెట్లను పెంచుతుంటే మరోపక్క గుర్తు తెలియని దుండగులు చెట్ల నరికివేతరకు పాల్పడుతున్నారు. దీంతో పర్యావరణం దెబ్బతింటోంది. తుమ్మగూడెం గ్రామంలో ఉన్న పల్లె ప్రకృతి వనంలో ఏపుగా పెరిగిన చెట్లను గుర్తు తెలియని వ్యక్తులు నరికారు. దీంతో గ్రామ కార్యదర్శి స్థాణిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

# పల్స్‌పోలియో చుక్కలు వందశాతం వేయాలి

**- మార్చి3న జిల్లాలో పల్స్‌పోలియో కార్యక్రమం**
**- జిల్లా వ్యాప్తంగా ఐదేళ్లలోపు 97,522 మంది చిన్నారులు**
**- మార్చి 3,4,5 తేదీల్లో మూడురోజులు కార్యక్రమం నిర్వహణ**
**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల**





**కొత్తగూడెం, ఫిబ్రవరి 26 – ప్రభాతవార్త:**
జిల్లాలో వందశాతం పల్స్ పోలియో చుక్కలు వేసే కార్యక్రమం జరగాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల ఆదేశించారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయం సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్య, జిల్లా అధికారులతో పల్స్ పోలియోపై సమీక్షా సమావేశం నిర్వహించారు. మార్చి3న నేషనల్ ఇమ్యునైజేషన్ డే సందర్భంగా మూడు రోజుల పాటు పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిసునతన్నట్లు చెపానవరు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 97,522 మంది ఐదేళ్లలోపు పిల్లలకు అందరికీ వందశాతం పోలియో చుక్కలు వేయాలన్నారు. ఏదైనా కారణం చేత పల్స్ పోలియో చుక్కలు వేయని మిగిలిన చిన్నారులకు 4,5 తేదీల్లో ఇంటింటికి తిరిగి వ్యాక్సినేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాఓని పంచాయతీరాజ్, పోలీస్‌శాఖ, ఐసీడీఎస్, విద్యాశాఖ, మున్సిపల్, ఆర్టీసీ, రైల్వే శాఖ, పబ్లిక్ రిలేషన్ శాఖ అధికారులు సహాయ సహకారాలు అందించాలని అన్నారు. అప్పుడే పుట్టిన శిశువు నుంచి ఐదు సంవత్సరాల లోపు పిల్లల ప్రతీ ఒక్కరికీ పోలీసు చుక్కలు వేయాలన్నారు. జిల్లాఓ 925 పోలియో కేంద్రాలు, 38 సంచార పోలియో టీములు, 33 ట్రాన్సిట్ టీములను ఏర్పాటు చేశామని డీఎంహెచ్‌వో కలెక్టర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌వో రవీంద్రనాథ్, డీఆర్‌డీఏ పీడీ విద్యాచందన, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.



# జిల్లాలో అక్రమ ఇసుక రవాణాను పూర్తిగా అరికట్టాలి

**- జిల్లా కలెక్టర్ ప్రియాంక అల**

**కొత్తగూడెం, ఫిబ్రవరి 26 – ప్రభాతవార్త:**
జిల్లాలో అక్రమ ఇసుక రవాణాను పూర్తిగా అరికట్టి ప్రభుత్వ ఆదాయాన్ని పెంచేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ భవన సముదాయ సమావేశ మందిరంలో జరిగిన డిస్ట్రిక్ట్ లెవల్ స్యాండ్ కమిటీ సమావేశంలో ఇసుక అక్రమ రవాణా నియంత్రణ చర్యలు, ప్రభుత్వ ఆదాయాన్ని పెంచే దిశగా చేపట్టాల్సిన చర్యలపై మైన్స్, ఆర్‌అండ్‌బీ, ఇరిగేషన్, టీఎస్‌ఎండీసీ, మున్సిపల్, పంచాయ తీరాజ్, ఇంజనీరింగ్, రెవెన్యూ అధికారులతో సమీక్షించి పలు ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలోని గోదావరి, కిన్నెరసాని నదులకు సంబంధించి మండలాల్లో నిర్వహించబడుతున్న జిల్లాలో ఉన్న ఇసుక రీచ్‌లలో ఇసుక లభ్యత నిల్వలపై సంయుక్త తనిఖీలు చేసి శుక్రవారం నాటికి నివేదిక సమర్పించాలని అన్నారు. కలెక్టరన అధికారంలో ఆదేశించారు. పాత రీచ్‌లతో పాటు ఇసుక లభ్యతను బట్టి కొత్త రీచ్‌లో ఏర్పాటుకు తగిన ప్రదేశాలను గుర్తించాలని అన్నారు. ఇసుక రీచ్‌ల ద్వారా జిల్లాలో ఇసుక రవాణాకు ఇసుక ర్యాంపుల నుంచి నియమ నిబంధనలకు అనుగుణంగా ఇసుకను విక్రయించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌వో రవీంద్రనాథ్, డీఎస్పీ రెహమాన్, కలెక్టరేట్ పరిపాలనాధికారి గన్యా, ఇరిగేషన్ ఈఈ అరుజ్నన్‌రావు, ఏడీ మైన్స్ అధికారి జైసింగ్, భూమికొలతలు శాఖ అధికారి కుసుమకుమారి, డిప్యూటీ పంచాయతీ అధికారి, భద్రాచలం గ్రౌండ్ వాటర్, ఏడీ బాలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## ముత్తంగి అలంకారంలో దర్శనమిచ్చిన భద్రాద్రిరామయ్య

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారు సోమవారం ముత్యాల బట్టలు ధరించి ముత్తంగి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ముందుగా ఆలయ అర్చకులు ఉదయమే దేవస్థాన తలుపులు తెరిచి స్వామి వారికి సుప్రభాత సేవ నిర్వహించారు. అనంతరం ఆరాధన, సేవాకాలం, నిల్య బలిహరణం, నిత్యపూజ కార్యక్రమాలు యథావిధిగా జరిపారు. అనంతరం మండపంలో రామయ్య తండ్రికి ఏర్పాటు చేసిన కళ్యాణవేదికపై సీతారాముల కళ్యాణం వైభవంగా జరిపారు. ముత్తంగి అలంకారంలో శ్రీస్వామి వారిని అదిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.

# పోలీస్ జాగిలం 'దియా'ను అభినందించిన ఎస్పీ

**కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 26 – ప్రభాతవార్త:**
ఎనిమిది నెలల పాటు ఐఐటీఏ మోయినాబాద్‌లో బేసిక్ ట్రెనింగ్ పూర్తి చేసుకొని జిల్లాకు కేటాయించబడిన పోలీస్ జాగిలం దియాను జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు తన కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. పేలుడు పదార్థాలను కనుగొనడంలో ప్రత్యేకంగా శిక్షణ పొందిన దియా జిల్లా పోలీస్ శాఖలో సేవలందించేందుకు రావడం సంతోషకరమని అన్నారు. పోలీస్ జాగిలం దియాకు హ్యాండ్లర్‌గా వ్యవహరిస్తున్న ఏఆర్ కానిస్టేబుల్ మహేందర్, ఇతర డాగ్ స్క్వాడ్ అధికారులు, సిబ్బందికి ఈ సందర్భంగా ఎస్పీ పలు సూచనలు చేశారు. ప్రస్తుతం జిల్లా పోలీస్‌శాఖలో పనిచేస్తున్న 11 పోలీస్ జాగిలాలకు సంబంధించి పూర్తి వివరాలు అధికారులను అడిగి తెలుసుకుఆన్నరు. ఈ



కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయ్‌బాబు, అడ్మిన్ ఆర్ఐ రవి, ఎంటీవో సుధాకర్, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, నరసింహారావులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వానిది ముమ్మాటికి నమ్మక ద్రోహమే



**- ఢిల్లీ రైంతాంగ ఉద్యమానికి యావత్ ప్రజలు అండగా నిలవాలి**
**- సీపీఐ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా**

**కొత్తగూడెం, ఫిబ్రవరి 26 – ప్రభాతవార్త:**
మూడు సాగు చట్టాల రద్దు కోరుతూ జరిగిన రైతాంగ ఉద్యమ సమయంలో రైతులకు ఇచ్చిన హామీని కేంద్రం విస్మరించి మోసం చేసిందని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. సీపీఐ జాతీయ, రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా దేశ రాజధాని ఢిల్లీలో రైతాంగం నిర్వహిస్తున్న పోరాటానికి సంఘీభావంగా సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఉద్యమ సమయంలో రైతులపై పెట్టిన కేసులు ఉపసంహరించుకున్నట్లు హామీ ఇచ్చిన కేంద్రం సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన విధంగా ఆదేశ్రాలు జారీ చేయలేదని అన్నారు. రైతు ఉద్యమంలో అమరులైన వారి కుటుంబాలకు నష్టపరిహారం విషయంలో కేంద్రం మీనమేశాలు లెక్కిస్తోందన్నారు. పండించిన పంటలకు మద్దతు ధర చెల్లిస్తామని హామీ ఇచ్చి ఇందుకోసం కమిటీని ఏర్పాటు చేస్తామని కేంద్రం ఇచ్చిన హామీ నెలలు గడుస్తున్నా కమిటీని ఏర్పాటు చేయకుండా మోసం చేశారన్నారు. కారోనపరేట్ శక్తులకు అనుకూలంగా చట్టాలను తీసుకొసూనత ప్రజలు, కార్మికులు, ఉద్యోగులు, రైతాంగంపై కేంద్రం ముప్పేట దాడి చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో బందెల నర్సయ్య, కల్లూరి వెంకటేశ్వరరావు, సారయ్య, సలీం, రావులపల్లి రవికుమార్, భాస్కర్‌రావు, దేవరకొండ శంకర్, పూర్ణచందర్‌రావు, రామకృష్ణ, వాసిరెడ్డి మురళి, భూక్యా దస్రు, గుగులోత్ రాంచందర్, గుండెపిన్ని వెంకటేశ్వర్లు, బందం నాగయ్య, వీరస్వామి, వట్టికొండ మల్లికార్జున్‌రావు, కందుల భాస్కర్, కంచర్ల జమలయ్య పాల్గొన్నారు.

వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
ఖమ్మం జిల్లా : తిరుమలాయపాలెం, కూసుమంచి, వైరా టౌన్ మధిర టౌన్
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా : మణుగూరు టౌన్ మణుగూరు రూరల్ సుజాతనగర్ టేకులపల్లి
సంప్రదించాల్సిన చిరునామా
జె వెంకటరత్నం
వార్త చీఫ్ బ్యూరో
సెల్ : 8008003364